

# గణపతి
# నవరాత్రులు



మనలోకం.com
Most Lovable .com

## ఎందుకు.. ఏమిటి.. ఎలా..?

## మట్టి వినాయకుడినే పూజించాలి.. ఎందుకు?

## 21 రకాల పత్రితో ఆరాధించటంలో ఆంతర్యం ఏమిటి?

## ఈ పూజతో మనం పునీతులమయ్యేది ఎలా?



### మట్టికి మనిషికి ఉన్న సంబంధం..

ఆకాశం, గాలి, నిప్పు, నీరు, నేల ఈ పంచభూతాల నుండే ఈ సృష్టి జరిగింది. ఈజగత్తులో అణువణువునా ఈ పంచభూతాలేవ్యాపించి ఉన్నాయి. అందుకే మన శరీరాన్ని పాంచభౌతిక దేహము అన్నారు. మట్టి నుంచే మొక్క మొలకెత్తుతుంది. ఆ మొక్క నుండి ధాన్యం, ధాన్యం నుండి బియ్యం, అది ఉడికితే అన్నం, దానిని భుజిస్తే లోపల రసంగా మారుతుంది. ఆ తరువాత రక్తం, మాంసం, మేద, అస్థి, మజ్జ ఆ తదుపరి శుక్రము తయారవుతుంది. ఆ శుక్రము మాతృగర్భంలోకి చేరి పిండంగా పరిణామం చెందుతుంది. చివరకు ఆ పిండం బిడ్డగా ఎదిగి ఈ భూమిపై కాలుమోపుతుంది. ఈ విధంగా మన జన్మకు ప్రత్యక్షంగా కారణం మట్టి అనక తప్పదు.

మనం ఈ భూమిపై కాలుమోపింది మొదలు తుదిశ్వాస విడిచే వరకు ఈ మట్టే ప్రతి ఒక్కరికి ఆధారం. మట్టి లేకుంటే మనిషి లేదు. ఈ చరాచర భూతకోటికి మనుగడే లేదు. అందుకే మనం ఈ నేలను తల్లితో పోల్చి 'భూమాతా' అంటాం. **"మాతా పృథ్వీ పుత్రోహం పృథివ్యాః"** ఈ భూమి నా తల్లి, నేనామె పుత్రుడను. తొమ్మిదినెలలు మోసిన తల్లి నుండి పేగుబంధాన్ని తెంచుకుని బయటపడ్డాము. కాని, కడవరకు ఈ నేలతల్లితో బంధం కొనసాగుతూనే ఉంటుంది. ఇలా అన్ని విధాలా ఆధారమై మనకు ఉనికిని కల్పించి సమస్తాన్ని అందించే నేలతల్లిని దైవంగా ఆరాధించటమే భారతీయుల సంస్కారం.

### మట్టి ఎంత గొప్పదైనా కావచ్చు...
### దానిని దేవుడిగా మలిచి, ఆరాధించడం ఎంతవరకు సమంజసం..?

అందమైన, అర్థవంతమైన ఈ సృష్టి వెనుక ఏదో కారణం ఉండి తీరాలి. ఆ తత్వాన్నే 'భగవంతుడు' అని శాస్త్రాలు వివరించాయి.

భగవంతుడికంటూ ప్రత్యేకమైన రూపంలేదు. కాని, ఏ రూపంతోనైనా ఆరాధించవచ్చు. మూడు రంగుల జెండాను మన దేశానికి గుర్తుగా భావించి గౌరవిస్తాం. నమస్కరిస్తాం కూడా. అయితే నిజానికి ఆ గుడ్డముక్కలో మన దేశం ఉందా అని ఎప్పుడైనా ప్రశ్నించుకున్నామా... లేదంటే, దేశానికి ఈ మూడు రంగుల గుడ్డకూ సంబంధమేంటని ఎప్పుడైనా అపహాస్యం చేశామా...? సువిశాలమైన ఇంతటి దేశం వాస్తవానికి ఆ చిన్నవస్త్రంలో ఉండదు.. ఉండలేదు కూడా. కానీ మన దేశభక్తితో ఈ మూడు రంగుల పతాకాన్ని దేశంగా భావించి గౌరవించి నమస్కరించటం మన బాధ్యత. ఇంత సువిశాలదేశం ఆ గుడ్డముక్కలో ఎక్కడుంది అని ఎప్పుడైనా ప్రశ్నించామా? దానిని అవహేళన చేశామా? లేదుకదా! అయినా.. మూడు రంగుల పతాకాన్ని దేశానికి చిహ్నంగా గౌరవించి, నమస్కరించడం మన దేశభక్తికి నిదర&శనం. అలాగే... అనంతమైన పరమాత్మతత్త్వంపట్ల కృతజ్ఞతాభావనతో, ప్రతిమలో దైవాన్ని దరి&శంచి ఆరాధన చేయడం ఏ మాత్రం దోషంకాదు. ఇది దైవభక్తికి నిద&శనం. సమస్తాన్ని మనకు సమర్పించి నిరంతరంకాపాడే నేల తల్లిని సాక్షాత్తూ భగవంతుడిగా భావించడంలో తప్పేముంది. సకలప్రాణికోటి జన్మించాలన్నా, ఈ భూమిపై జీవించాలన్నా అందుకు కారణం మట్టి. చివరకు సమస్తమూ ఈ మట్టిలోనే విలీనమవుతాయి. అందుకే మనిషికే కాదు.. ప్రాణులన్నింటి మనగడకు కారణమైన ఈ నేల తల్లిని భగవంతుడిగా భావించి ఆరాధించడం మన ప్రాచీనులు మనకు అందించిన సంస్కృతి.

## మట్టి వినాయకుని ప్రాశస్త్యం



వినాయకుడు ద్వైమాతురుడు. అంటే... పార్వతికి, గంగమ్మకు తనయుడు. పార్వతీదేవి నలుగుతో తయారుచేసిన గణపతికి ప్రాణప్రదానం చేశాడు పరమశివుడు. అందుకు గుర్తుగానే మట్టితో వినాయకుని సిద్ధం చేస్తాం. నవరాత్రి దీక్ష అయినపిదప మట్టి గణపతిని గంగమ్మ ఒడికి చేరుస్తాం. ఇది మన ప్రాచీనులు మనకు అందించిన పూజా సంస్కృతి. వినాశకరమైన, ప్రకృతికి హానికరమైన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వంటి పదార్థాలతో తయారైన ప్రతిమను ససేమీరా ఆరాధించకూడదు. ఇందులో దాగున్న మరో ఆసక్తికర అంశాన్ని పరిశీలిద్దాం.

విత్తనాన్ని మట్టిలో చల్లితే అది మొలకెత్తుతుంది. అదే, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌లోచల్లితే మొలకెత్తదు సరికదా, విత్తనంలోని మొలకెత్తే శక్తి కూడా నశిస్తుంది. మట్టికి మాత్రమే ఉత్పాదక శక్తి ఉంది. అంతేకాదు అనేకానేక శక్తులతో ఈ సమస్త చరాచర భూతకోటిని నిరంతరం కాపాడుతుంది నేలతల్లి. అందుకే, మట్టితో గణపతిని చేసి ఆరాధించిన వారు తప్పక విశేషఫలితం పొందుతారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేయడం వల్ల ఏ ఫలితము ఉద్భవించకపోగా... ప్రకృతికి హానికరము, పర్యావరణానికి వినాశకరము కూడా..అందుకే మట్టి గణపతిని ఆరాధిద్దాం!. గొప్ప ఫలితాన్ని పొందుదాం!!



# గణపతిని ఆకులతో ఎందుకు పూజిస్తారు?

**మ**న పూర్వికులు ఏం చెప్పినా...ఏం చేసినా...అందులో శాస్త్రీయత, మానవాళిసంక్షేమం దాగి ఉంటాయి. అందుకు ప్రబల ఉదాహరణే గణపతి పూజ. అదెలాగంటే...ఆషాఢమాసం నుంచి వర్షాలు విరివిగా కురుస్తాయి. శ్రావణ భాద్రపదాల్లోకూడా వరా&షలు కురుస్తూనే ఉంటాయి. ఆ సమయంలో బావులు, చెరువులు వంటి జలాశయాలు వర్షపునీటితో నిండుతాయి. మన దప్పిక తీర్చే ఆ నీళ్లు కలుషితమవుతాయి. అలాంటి నీటిలో దివ్యమైన ఔషధగుణాలున్న 21 రకాల పత్రాలను వేసినట్టయితే, కాలుష్యం తొలగిపోయి అవి తాగటానికి యోగ్యమవుతాయి. అలా... మనవాళ్లు మన ఆరోగ్యానికి, సంక్షేమానికి అవసరమైన ప్రతి అంశాన్ని దైవంతో ముడిపెట్టారు.

మనం పసుపును ఎందుకు పవిత్రంగా భావిస్తామో తెలుసా..? వేలమంది కలిసే చోట పులిహోర పంపిణీ చేస్తాం..అదిఎన్నడూ విషాహారంగా మారినట్టు దాఖల్లాలేవు. పసుపు అద్భుతమైన క్రిమిసంహారిణి. యాంటీబయాటిక్‌గా పనిచేస్తూనే శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇలా మనకు మేలు చేసే ప్రతివిషయంలోనూ సామాజిక కోణం, సాంస్కృతిక భావం, సంస్కారాన్ని పెంచే ఆచారం అనే మూడు అంశాలు ఇమిడిఉన్నాయి. అందుకే పెద్దలు అందించిన సంస్కృతిని ఆచరించడం వలన వ్యక్తిలో సంస్కారము, శరీరానికి ఆరోగ్యము, కుటుంబంలో అభ్యున్నతి, సమాజంలో శ్రేయస్సు కచ్చితంగా అభివృద్ధిచెందుతాయి.

# పత్రి విశిష్టత

ఐరావతం గజేంద్రాణాం... ఏనుగులలో ఐరావతం తన స్వరూపము అని భగవద్గీతలో కృష్ణ పరమాత్మ చెప్పాడు. అలాంటి ఐరావతం శాపం వల్ల గజాసురునిగా జన్మించి శివుని చేతిలో మరణించింది. ఆ గజము శిరస్సే వినాయకుడికి ముఖం కావడం వల్లే వినాయకుడిని గజాననుడు, గజముఖుడు అని పిలుస్తున్నాము. ప్రాణకోటిలో ఏనుగు అత్యంత బలశాలి.అది శాకాహారియే తప్ప మాంసాహారి కాదు. దీనివల్ల మాంసాహారము వల్లే బలము చేకూరుతుంది, శాకాహారులు బలవంతులు కాలేరు అని తెలుస్తూ ఉంది..

గజము అనగా ఏనుగుకు ఇష్టమైన ఆహారము ఆకులు. కాబట్టి గజముఖుడైన గణపతికి కూడా ఆ ఆకులే ఇష్టము. అందులోనూ ఔషధ గుణాలు కలిగి, మానవాళికి ఆరోగ్యప్రదమైన పత్రినే గణపతి పూజకు యోగ్యమైనవిగా నిర్ణయింపబడింది. వినాయక చవితి నాడు వాడే 21 రకాల పత్రులు... వాటి  పేర్లు, వాటిలోని ఔషధ విలువలు పరిశీలిద్దాం.



**1. మాచీపత్రం:**

దీని కషాయంతో దద్దుర్లు , పుండ్లను తగ్గించవచ్చు. ఇది కుష్టువ్యాధికి మంచి మందుగా పనిచేస్తుంది. ఇది నరాలకు మంచి పుష్టినిచ్చే ఔషధం. తలనొప్పులు, వాతం నొప్పులను తగ్గిస్తుంది. కళ్లకు చలువ, పొట్టకు బలం, చర్మవ్యాధులకు మంచి ఔషధం. మానసిక వికాసానికి తోడ్పడుతుంది.



**2. బృహతీపత్రం:**

దీనిని వాకుడాకు అంటారు. ఇది ఒక రకమైన ముళ్లచెట్టు. శ్వాసకాసలు, శ్లేష్మము, క్షయ, ఉబ్బసపు దగ్గు, తాపములను తగ్గిస్తుంది. హృద్రోగాలకు మందు. వీర్యవృద్ధిని కలిగిస్తుంది.



**3. బిల్వపత్రం:**

దీనిని మారేడు లేక బిలిబిత్తిరి అనే పేర్లతో పిలుస్తారు. బిల్వపత్రం త్రిదళం. ఇది శివునకు మిక్కిలి ప్రీతిపాత్రమైనది. ప్రతి శివాలయంలో ఈ చెట్లను పెంచుతారు. పుచ్చు రానీయదని దీన్ని చాటలకు పూస్తారు. బంక విరోచనాలను తగ్గిస్తుంది. నీటిని పరిశుభ్రం చేస్తుంది.



**4. గరిక :**

ఇది ఎత్తుగా పెరిగే గడ్డి. దీనికి ఎన్నో ఔషధీయ విలువలున్నాయి. కొద్దిగా గరిక తీసుకుని ఒక  ఉప్పురాయి, చిటికెడు పసుపు వేసి నూరి కట్టు కడితే ఎదురుదెబ్బల గాయాలు మానుతాయి.



**5. దత్తూర పత్రం:**

దీనినే ఉమ్మెత్త ఆకు అంటారు. ఇందులో నల్ల ఉమ్మెత్త చాలా శ్రేష్టం. వీటి ఆకులకు ఆముదం రాసి దీపపు సెగ చూపి ఆ వెచ్చదనంతో వేడిగడ్డలపైన, పుండ్లపైన ఉంచుతారు. ఇది లైంగిక  వ్యాధులకు రామబాణం. విషాన్ని హరించే గుణము దీనికి ఉంది.



**6. బదరీ పత్రం:**

రేగి ఆకు. జీర్ణకోశ వ్యాధులను తగ్గించే దివ్యఔషధం. రుచిని పుట్టిస్తుంది. రక్తదోషాలను హరిస్తుంది. బలాన్నిస్తుంది. లేతాకుల్ని మిరియపు గింజలతో తింటే వీర్యనష్టాన్ని అరికడుతుంది. ఆకుల నురుగు రాస్తేఅరికాళ్ల మంటలు, అరచేతుల మంటలు తగ్గుతాయి.



**7. అపామార్గ పత్రం:**

ఉత్తరేణి ఆకు. ఇది పంటి జబ్బులకు మందు. ఉత్తరేణి వేరు పళ్లు తోముకోవటానికి పెట్టింది పేరు కదా. విషహరం, జీర్ణాశయానికి మేలు.



**8. తులసీ పత్రం:** విష్ణు తులసి, కృష్ణ తులసి. తులసి ఆకులు మంచి యాంటిసెప్టిక్. అజీర్ణ వ్యాధులకు, కడుపు నొప్పికి వాడతారు.చర్మరోగాలను అరికడుతుంది. తేలు విషాన్ని విరిచేస్తుంది. పసిబిడ్డల పాలిట సంజీవని దీని రసం. శ్వాసకోశ వ్యాధులు నయం చేస్తుంది. స్త్రీ సౌభాగ్య చిహ్నం.



**9. చూత పత్రం:**

గృహాలంకరణ మొదలు, అన్ని శుభప్రదమైన కార్యక్రమాల్లో వాడే మామిడాకు ఇది. దీని ఆకులతో విస్తరి కుట్టి దానిలో భోజనం చేస్తే రుచి పుట్టిస్తుంది. మేహకారక మంటలు, రక్త అతిసారములను తొలగిస్తుంది. గొంతువ్యాధులు తగ్గిస్తుంది.



**10. కరవీర పత్రం:**

గన్నేరాకు అంటారు. కంతులను కరిగిస్తుంది. గడ్డలను రానీయదు. జంతువిషాలను విరగ్గొడుతుంది. దురదలను తగ్గిస్తుంది. దద్దుర్లు, కుష్టును పోగొడుతుంది. ఈ రసంతో పేలు పోతాయి.



**11. విష్ణుక్రాంత:**

నేలల పైకి పాకుతూ విస్తారంగా పెరుగుతుంది. చిన్నమొక్కగా పెరిగేది ఒకటి. దీని కషాయం పైత్య జ్వరాలు, కఫజ్వరాలు, ఉబ్బులకు వాడతారు. వీటి ఆకులను ఎండబెట్టి, పొగ పీలిస్తే రొమ్ముపడిశెం, దగ్గు, ఉబ్బసపు దగ్గు తగ్గుతాయి. నరాల వ్యాధులకు మంచిది.



**12. దాడిమీ పత్రం:** దానిమ్మ పత్రం అంటారు. వగరుగా ఉండే మంచి ఔషధం. జీర్ణకోశ, మలాశయ వ్యాధుల్లో ఉపయోగం. నీళ్ల విరోచనాలు తగ్గిస్తుంది. కషాయంతో ఏలిక పాములు, నాడా పాములు చస్తాయి. రక్తగ్రహణి(డీసెంట్రీ)ని తగ్గిస్తుంది. నోరు పూత కలవారు దానిమ్మ చిగుళ్లు నమిలితే తగ్గిపోతుంది. త్రిదోష హరం.



**13. దేవదారు పత్రం:**

దీని లేత చిగుళ్లు మేహశాంతిని కలిగిస్తాయి. దీని ఆకులతో కాచిన తైలం కళ్లకు చలువ చేస్తుంది. ఆకులు, పువ్వులు కూడా ఔషధులే. చర్మవ్యాధులు, పుండ్లు తగ్గిస్తుంది.



## 14. మరువక పత్రం:

మరువం అనికూడా అంటారు. స్త్రీలు పూలతో కలిపి తలలో ముడుచుకుంటారు. జీర్ణశక్తిని పెంపొందిస్తుంది. ఆకలిని పుట్టి స్తుంది. ఇంద్రియ పుష్టిని కలిగిస్తుంది. దీని తైలం మెదడుకు చలువ చేస్తుంది. జుట్టు రాలనీయదు. గుండె జబ్బు, కీళ్లవ్యాధులకు మంచిది.



## 15. సింధువా పత్రం:

వావిలాకు అంటారు. కషాయం జ్వరాలను, జ్వరదోషాలను హరిస్తుంది. ఉబ్బులు, మేహవాత నొప్పులు, ఇరుకు నొప్పులు, కీళ్లవాపులు, కీళ్లనొప్పులు హరిస్తుంది.



## 16. జాజి ఆకులు:

జాజికాయ, జాపత్రి.ఇవి వాతానికి, పైత్యానికి మందుగా ఉపయోగపడతాయి.జీర్ణాశయ, మలాశయ రోగాలకు మంచి మందు. నోటి పూత, దుర్వాసన పోగొడుతుంది. బుద్ధికి బలాన్ని ఇస్తుంది. కామెర్లకు మందు. చర్మ రోగాలు, మచ్చలకు చక్కటి మందు. కాలేయానికి బలం. పక్షవాతాన్ని, తలనొప్పిని నివారిస్తుంది. గవదబిళ్లలకు మందు.



## 17. గండకీ పత్రం:

వినాయక పత్రం అనికూడా అంటారు. ఇది అంత తేలికగా లభించేది కాదు. కొన్ని ప్రత్యేక ప్రదేశాలలో మాత్రమే లభ్యమౌతోందని ఆయుర్వేదం చెప్తోంది. పైల్స్, చర్మవ్యాధులకు మంచిది.



## 18. శమీ పత్రం:

జమ్మి ఆకు అని కూడా అంటారు. శ్వాసకోస వ్యాధులు తగ్గిస్తుంది. కఫాన్ని హరిస్తుంది. మూలవ్యాధి, కుష్టువ్యాధి నివారకం. పాండవులు అజ్ఞాతవాసంలో ఏడాది పాటు ఆయుధాలు ఈ చెట్టుపైనే దాచారు. కారణం శమీ ఆకులోని ఔషధ గుణాలు ఆయుధాలను తుప్పుపట్టకుండా కాపాడతాయి.



## 19. అశ్వత్థ పత్రం:

రావి ఆకు. జ్వరాలు, నోటిపూతకు మందు. రావి పండ్లను ఎండబెట్టి, చూర్ణం చేసి రోజుకు రెండుసార్లు, రెండు చెంచాలు తినిపిస్తే అస్తమా తగ్గిపోతుంది.



## 20. అర్జున పత్రం:

మద్ది ఆకు. దీనిలో తెల్లమద్ది, నల్లమద్ది అని రెండు రకాలు. తెల్లమద్దిని మేహశాంతి, వ్రణాలకు వాడతారు. చెవినొప్పులను తగ్గిస్తుంది. ఈ ఆకుల రసం కీళ్లనొప్పులకు మంచి మందు. గాయాలు, పుండ్లను త్వరగా మానుస్తుంది. నల్లమద్ది మలాశయ దోషాలకు మందు. త్రిదోష హరం.



## 21. అర్క పత్రం:

జిల్లేడు.ఈ ఆకులతో కుట్టిన విస్తరిలో భోజనం చేస్తే విషాన్ని హరిస్తుందని ఆయుర్వేదం చెప్తోంది. వైద్యసలహా లేకుండా జిల్లేడు ఆకులను అజాగ్రత్తగా వాడరాదు. అలా చేస్తే మేలు కంటే కీడే ఎక్కువ. ఇది పాము, తేలు విషాలను హరిస్తుంది. మూర్ఛ, పక్షవాతాలకు మంచి ఔషధం.



# గణేశ అష్టోత్తరశత నామావళిః

ఓం గజాననాయ నమః
ఓం గణాధ్యక్షాయ నమః
ఓం విఘ్నరాజాయ నమః
ఓం వినాయకాయ నమః
ఓం ద్వైమాతురాయ నమః
ఓం ద్విముఖాయ నమః
ఓం ప్రముఖాయ నమః
ఓం సుముఖాయ నమః
ఓం కృతినే నమః
ఓం సుప్రదీపాయ నమః (10)
ఓం సుఖనిధయే నమః
ఓం సురాధ్యక్షాయ నమః
ఓం సురారిఘ్నాయ నమః
ఓం మహాగణపతయే నమః
ఓం మాన్యాయ నమః
ఓం మహాకాలాయ నమః
ఓం మహాబలాయ నమః
ఓం హేరంబాయ నమః
ఓం లంబజఠరాయ నమః
ఓం హ్రస్వగ్రీవాయ నమః (20)
ఓం మహోదరాయ నమః
ఓం మదోత్కటాయ నమః
ఓం మహావీరాయ నమః
ఓం మంత్రిణే నమః
ఓం మంగళస్వరాయ నమః
ఓం ప్రమథాయ నమః
ఓం ప్రథమాయ నమః
ఓం ప్రాజ్ఞాయ నమః
ఓం విఘ్నకర్త్రే నమః
ఓం విఘ్నహంత్రే నమః (30)
ఓం విశ్వనేత్రే నమః
ఓం విరాట్పతయే నమః
ఓం శ్రీపతయే నమః
ఓం వాక్పతయే నమః
ఓం శృంగారిణే నమః
ఓం ఆశ్రితవత్సలాయ నమః
ఓం శివప్రియాయ నమః
ఓం శీఘ్రకారిణే నమః
ఓం శాశ్వతాయ నమః
ఓం బలాయ నమః (40)
ఓం బలోత్థితాయ నమః
ఓం భవాత్మజాయ నమః
ఓం పురాణపురుషాయ నమః
ఓం పూష్ణే నమః
ఓం పుష్కరోత్క్షిప్త వారిణే నమః
ఓం అగ్రగణ్యాయ నమః
ఓం అగ్రపూజ్యాయ నమః
ఓం అగ్రగామినే నమః
ఓం మంత్రకృతే నమః
ఓం చామీకర ప్రభాయ నమః (50)
ఓం సర్వాయ నమః
ఓం సర్వోపాస్యాయ నమః
ఓం సర్వకర్త్రే నమః
ఓం సర్వనేత్రే నమః
ఓం సర్వసిద్ధిప్రదాయ నమః
ఓం సర్వసిద్ధయే నమః
ఓం పంచహస్తాయ నమః
ఓం పార్వతీనందనాయ నమః
ఓం ప్రభవే నమః
ఓం కుమారగురవే నమః (60)
ఓం అక్షోభ్యాయ నమః
ఓం కుంజరాసుర భంజనాయ నమః
ఓం ప్రమోదాయ నమః
ఓం మోదకప్రియాయ నమః
ఓం కాంతిమతే నమః
ఓం ధృతిమతే నమః
ఓం కామినే నమః
ఓం కపిత్థవనప్రియాయ నమః
ఓం బ్రహ్మచారిణే నమః
ఓం బ్రహ్మరూపిణే నమః (70)
ఓం బ్రహ్మవిద్యాది దానభువే నమః
ఓం జిష్ణవే నమః
ఓం విష్ణుప్రియాయ నమః
ఓం భక్తజీవితాయ నమః
ఓం జితమన్మథాయ నమః
ఓం ఐశ్వర్యకారణాయ నమః
ఓం జ్యాయసే నమః
ఓం యక్ష కిన్నర సేవితాయ నమః
ఓం గంగాసుతాయ నమః
ఓం గణాధీశాయ నమః (80)
ఓం గంభీర నినదాయ నమః
ఓం వటవే నమః
ఓం అభీష్ట వరదాయినే నమః
ఓం జ్యోతిషే నమః
ఓం భక్తనిధయే నమః
ఓం భావగమ్యాయ నమః
ఓం మంగళప్రదాయ నమః
ఓం అవ్యక్తాయ నమః
ఓం అప్రాకృత పరాక్రమాయ నమః
ఓం సత్యధర్మిణే నమః (90)
ఓం సఖయే నమః
ఓం సరసాంబునిధయే నమః
ఓం మహేశాయ నమః
ఓం దివ్యాంగాయ నమః
ఓం మణికింకిణీ మేఖలాయ నమః
ఓం సమస్త దేవతామూర్తయే నమః
ఓం సహిష్ణవే నమః
ఓం సతతోత్థితాయ నమః
ఓం విఘాతకారిణే నమః
ఓం విశ్వదృశే నమః (100)
ఓం విశ్వరక్షాకృతే నమః
ఓం కళ్యాణగురవే నమః
ఓం ఉన్మత్తవేషాయ నమః
ఓం అపరాజితే నమః
ఓం సమస్త జగదాధారాయ నమః
ఓం సర్వైశ్వర్యప్రదాయ నమః
ఓం ఆక్రాంత చిదచిత్ప్రభవే నమః
ఓం శ్రీ విఘ్నేశ్వరాయ నమః (108)



# పూజాద్రవ్యాలు:

**ముం**దుగా పాలవెల్లి కట్టి మంటపం సిద్ధం చేసుకోవాలి. దీపారాధన కుంది, గంట, ఏకహారతి, కలశానికి పాత్ర, గ్లాసు, ఉద్ధరిణ, పళ్లెము, మంచినీళ్ల పాత్ర. పసుపు, కుంకుమ, పూలమాల, తమలపాకులు, వక్కలు, గంధము, అగరువత్తులు, కర్పూరము, దీపారాధన వత్తులు, కొబ్బరికాయలు, విడిపూలు, అరటిపళ్లు, బెల్లము, అక్షతలు, పత్తితో తయారుచేసిన వస్త్రాలు, యజ్ఞోపవీతం, పూజావిధానంలో ఇచ్చిన 21 రకాల పత్రులు, తగినంత గరిక మొదలైన పూజాద్రవ్యాలను సిద్ధం చేసుకోవాలి.

మట్టి గణపతి విగ్రహాన్ని గొడుగుతో సహా తెచ్చుకోవాలి. కూర్చోవటానికి పీటలు, విఘ్నేశ్వర పూజకు బియ్యము, బియ్యపు పిండి, అగ్గిపెట్టె, నువ్వులనూనె, ఉండ్రాళ్లు సిద్ధం చేసుకోవాలి.

నవరాత్రుల్లో ప్రతి రోజు ప్రత్యేక నివేదనలు పెట్టాలి. మొదటిరోజు **ఉండ్రాళ్ళు**, రెండవరోజు **అటుకులు**, మూడవరోజు **పేలాలు**, నాలుగవ రోజు **చెరకుగడ**, అయిదవ రోజు **ఎండుకొబ్బరి**, ఆరవరోజు **నువ్వులు**, ఏడవరోజు **అరటిపళ్లు**, ఎనిమిదవ రోజు **సత్తుపిండి**, తొమ్మిదవ రోజు **నేతి అప్పాలు** నైవేద్యంగా అర్పించాలి.

# వరసిద్ధి వినాయకుడు

## నైవేద్యం - ఉండ్రాళ్లు

శ్లో॥ **శుక్లాంబరధరం విష్ణుం, శశివర్ణం చతుర్భుజం।**
**ప్రసన్నవదనం ధ్యాయేత్సర్వవిఘ్నోపశాంతయే॥**

సుముఖ శ్చైకదంతశ్చ కపిలో గజకర్ణికః। లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః। ధూమకేతు ర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః । వక్రతుండ శ్శూర్పకర్ణః హేరంబః స్కందపూర్వజః। షోడశైతాని నామాని యః పఠేచ్ఛృణుయా దపి। విద్యారంభే వివాహే చ ప్రవేశే నిర్గమే తథా । సంగ్రామే సర్వకార్యేషు విఘ్న స్తస్య న జాయతే॥ అభీప్సితార్థసిద్ధ్యర్థం పూజితో య స్సురైరపి। సర్వవిఘ్నచ్ఛిదే తస్మై గణాధిపతయే నమః॥

**సంకల్పం...** శుభతిథౌ శోభనముహూర్తే అద్య బ్రహ్మణః ద్వితీయపరార్ధే శ్వేత వరాహకల్పే వైవస్వతమన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూద్వీపే భరతవర్షే భరతఖండే మేరోః దక్షిణదిగ్భాగే శ్రీశైలస్య ఈశాన్యప్రదేశే కృష్ణా గోదావర్యోః మధ్యదేశే... గృహే అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన... సంవత్సరే దక్షిణాయనే వర్షర్తౌ భాద్రపదమాసే శుక్లపక్షే చతుర్థ్యాం... వాసరే శుభనక్షత్ర శుభయోగ శుభకరణ ఏవంగుణ విశేషణ విశిష్టాయాం అస్యాం శుభతిథౌ శ్రీమాన్ గోత్రః... నామ ధేయః... శ్రీమతః గోత్రస్య... నామధేయస్య... ధర్మపత్నీ సమేతస్య మమోపాత్త దురితక్షయద్వారా అస్మాకం సహకుటుంబానాం క్షేమస్థయిర్య విజయ అభయ ఆయు రారోగ్య ఐశ్వర్యాభివృద్ధ్యర్థం... ధర్మార్థకామ మోక్ష చతుర్విధఫలపురుషార్థసిద్ధ్యర్థం సకల విద్యా ప్రాప్త్యర్థం పుత్ర పౌత్రాభివృద్ధ్యర్థం - ఇష్ట కామ్యార్థ సిద్ధ్యర్థం - మనోవాంఛాఫల సిద్ధ్యర్థం - సమస్తదురితోపశాంత్యర్థం - సమస్తమంగళా వాప్త్యర్థం - వర్షేవర్షే ప్రయుక్త వరసిద్ధి వినాయక దేవతాముద్దిశ్య వరసిద్ధివినాయక దేవతా ప్రీత్యర్థం కల్పోక్తప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే॥ తదంగ కలశపూజాం కరిష్యే॥ కలశం గంధపుష్పాక్షతైరభ్యర్చ్య తస్యోపరి హస్తం నిధాయ -

శ్లో॥ **కలశస్య ముఖే విష్ణుః కంఠే రుద్ర స్సమాశ్రితః**
**మూలే తత్ర స్థితో బ్రహ్మ మధ్యే మాతృగణాః స్థితాః**
**కుక్షౌ తు సాగరా స్సర్వే సప్తద్వీపా వసుంధరా**
**ఋగ్వేదోథ యజుర్వేద, స్సామవేదో హ్యథర్వణః**
**అంగైశ్చ సహితా స్సర్వే కలశాంబు సమాశ్రితాః**
**ఆయాంతు దేవ పూజార్థం దురితక్షయ కారకాః ॥**



శ్లో॥ **గంగే చ యమునే కృష్ణే, గోదావరి సరస్వతి**
**నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధింకురు॥**
**కలశోదకేన దేవ మాత్మానం పూజాద్రవ్యాణి సంప్రోక్ష్య॥**

(అని కలశమందలి జలమును పుష్పముతో పూజచేయు
వస్తువుల మీదను దేవుని మీదను తనమీదను చల్లుకోవలయును.)

# గణాధిపతి పూజా ప్రారంభః

**అదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం గణపతి పూజాం కరిష్యే ॥**

మహాగణాధిపతయే నమః ధ్యాయామి, ధ్యానం సమర్పయామి, ఆవాహయామి, ఆసనం సమర్పయామి, హస్తయోః అర్ఘ్యం సమర్పయామి, పాదయోః పాద్యం సమర్పయామి, ఔపచారికస్నానం సమర్పయామి, స్నానానంతరం ఆచమనం సమర్పయామి, వస్త్రం సమర్పయామి, గంధాన్ ధారయామి, గంధస్యోపరి అలంకరణార్థం అక్షతాన్ సమర్పయామి, పుష్పైః పూజయామి, ఓం సుముఖాయనమః, ఓం ఏకదంతాయనమః, ఓం కపిలాయనమః, ఓం గజకర్ణాయనమః, ఓం లంబోదరాయనమః, ఓం వికటాయనమః, ఓం విఘ్నరాజాయనమః, ఓం గణాధిపాయనమః, ఓం ధూమకేతవేనమః, ఓం గణాధ్యక్షాయనమః, ఓం ఫాలచంద్రాయనమః, ఓం గజాననాయనమః, ఓం వక్రతుండాయనమః, ఓం శూర్పకర్ణాయనమః, ఓం హేరంబాయనమః, ఓం స్కందపూర్వజాయనమః, ఓం మహాగణాధిపతయేనమః, నానావిధ పరిమళ పత్రపుష్పాణి సమర్పయామి, ధూప మాఘ్రాపయామి, దీపం దర్శయామి, నైవేద్యం ఓం భూర్భువస్సువః... ప్రచోదయాత్ – దేవసవితుః ప్రసువ సత్యంత్వర్తేన పరిషించామి, అమృతమస్తు, అమృతోపస్తరణమసి, ఓం ప్రాణాయ స్వాహా... బ్రహ్మణేస్వాహా, మహాగణాధిపతయేనమః, యథాభాగం గుడం నివేదయామి, మధ్యేమధ్యే పానీయం సమర్పయామి, తాంబూలం సమర్పయామి, ఆచమనం సమర్పయామి, ఆనందకర్పూర నీరాజనం సమర్పయామి, వక్రతుండ మహాకాయ సూర్యకోటి సమప్రభ అవిఘ్నం కురు మే దేవ సర్వకార్యేషు సర్వదా, మహాగణాధిపతయేనమః, ఆత్మ దక్షిణ నమస్కారాన్ సమర్పయామి, గణాధిపతిః, సుప్రీత స్సు ప్రసన్నో వరదో భవతు॥ మమ ఇష్ట కామ్యార్థ ఫలసిద్ధ్యర్థం గణాధిపతి ప్రసాదం శిరసా గృహ్ణామి ॥

శ్లో॥ భవసంచిత పాపౌఘ, విధ్వంసన, విచక్షణ
విఘ్నాంధకార భాస్వంతం, విఘ్నరాజ మహం భజే॥
ఏకదంతం, శూర్పకర్ణం, గజవక్త్రం, చతుర్భుజం,
పాశాంకుశ ధరం దేవం, ధ్యాయే త్సిద్ధివినాయకం॥
ఉత్తమం, గణనాథస్య వ్రతం సంపత్కరం, శుభం,
భక్తాభీష్టప్రదం తస్మాత్ ధ్యాయే త్తం, విఘ్ననాయకం,
ధ్యాయే ద్గజాననం, దేవం తప్తకాంచన సన్నిభమ్
చతుర్భుజం మహాకాయం, సర్వాభరణ భూషితమ్॥

శ్రీగణాధిపతయేనమః ధ్యాయామి॥ (అని పుష్పం దేవునియం దుంచవలెను.)



శ్లో॥ అత్రాగచ్ఛ జగద్వంద్య, సురరాజార్చితేశ్వర।
అనాథనాథ సర్వజ్ఞ గౌరీగర్భ సముద్భవ॥

శ్రీగణాధిపతయేనమః ఆవాహయామి, (అని పుష్పం వుంచవలెను.)

శ్లో॥ మౌక్తికైః పుష్యరాగైశ్చ నానారత్నవిరాజితం
రత్నసింహాసనం చారు ప్రీత్యర్థం ప్రతిగృహ్యతాం॥
శ్రీగణాధిపతయేనమః ఆసనం సమర్పయామి॥ (అని పుష్పం వుంచవలెను.)

శ్లో॥ గౌరీపుత్ర నమస్తేస్తు, శంకర ప్రియనందన।
గృహాణార్ఘ్యం, మయాదత్తం, గంధపుష్పాక్షతైర్యుతం॥
శ్రీగణాధిపతయేనమః అర్ఘ్యం సమర్పయామి॥ (అని నీళ్లు వదలవలయును.)

శ్లో॥ గజవక్త్ర నమస్తేస్తు, సర్వాభీష్ట ప్రదాయక
భక్త్యా పాద్యం మయా దత్తం, గృహాణ ద్విరదానన॥

శ్రీగణాధిపతయేనమః పాద్యం సమర్పయామి॥ (అని నీళ్లు వదలవలయును.)

శ్లో॥ అనాథనాథ సర్వజ్ఞ, గీర్వాణగణ పూజిత
గృహా ణాచమనం దేవ, తుభ్యం దత్తం మయా ప్రభో॥
శ్రీగణాధిపతయే నమః ఆచమనం సమర్పయామి॥ (అని నీళ్లు వదలవలయును.)

శ్లో॥ దధిక్షీర సమాయుక్తం మధ్వాజ్యేన సమన్వితం
మధుపర్కం గృహాణేదం గజవక్త్ర నమోస్తు తే॥
శ్రీగణాధిపతయే నమః మధుపర్కం సమర్పయామి॥ (ఆవుపెరుగు, తేనెలతో కూడినదే మధుపర్కం)

శ్లో॥ స్నానం పంచామృతై ర్దేవ గృహాణ గణనాయక
అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణగణ పూజిత॥
శ్రీగణాధిపతయే నమః పంచామృతస్నానం సమర్పయామి॥
(అని పంచామృతములు స్నానము చేయించవలెను)



శ్లో॥ గంగాది సర్వతీర్థేభ్య, ఆహృతై రమలై ర్జలైః
స్నానం కరిష్యే భగవ న్నుమాపుత్ర నమోస్తు తే
శ్రీగణాధిపతయే నమః శుద్ధోదక స్నానం సమర్పయామి॥ (నీళ్లు చల్లవలయును.)

శ్లో॥ రక్తవస్త్రద్వయం చారు, దేవయోగ్యం చ మంగళం।
శుభప్రదం గృహాణ త్వం, లంబోదర హరాత్మజ।
శ్రీగణాధిపతయే నమః వస్త్రయుగ్మం సమర్పయామి॥ (అని వస్త్రము లేక వత్తి పత్తి యివ్వలయును.)

శ్లో॥ యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతే ర్య త్సహజం పురస్తాత్।
ఆయుష్యమగ్రియం ప్రతిముఇ్చ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజః
రాజితం బ్రహ్మసూత్రం చ కాంచనం చోత్తరీయకం।
గృహాణ దేవ సర్వజ్ఞ। భక్తానా మిష్టదాయక॥
శ్రీగణాధిపతయే నమః ఉపవీతం సమర్పయామి॥ (అని యజ్ఞోపవీతమును ఉంచవలెను.)

శ్లో॥ శ్రీగంధం చందనం దివ్యం, గంధాఢ్యం సుమనోహరం
విలేపనం సురశ్రేష్ఠ, ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్॥
శ్రీగణాధిపతయే నమః గంధం సమర్పయామి॥ (అని గంధమును స్వామికి విలేపన చేయవలెను.)

శ్లో॥ అక్షతాన్ ధవళాన్ దివ్యాన్। శాలీయాన్ తండులాన్ శుభాన్।
గృహాణ పరమానంద। ఈశపుత్ర నమోస్తు తే॥
శ్రీగణాధిపతయే నమః అక్షతాన్ సమర్పయామి॥ (అని అక్షతలు ఉంచవలెను.)

శ్లో॥ సుగంధీని సుపుష్పాణి, జాతీకుందముఖాని చ।
ఏకవింశతి పత్రాణి, సంగృహాణ నమోస్తు తే॥
శ్రీగణాధిపతయే నమః పుష్పాణి పూజయామి. (అని నానావిధ పుష్పములతో పూజ చేయవలయును.)

## ఓం శ్రీ విఘ్నేశ్వరాయనమః 108

(శ్రీగణాధిపతయేనమః అష్టోత్తర శతనామ పూజాం సమర్పయామి
నానావిధపరిమళ పత్రపుష్పాక్షతైః, పూజాం సమర్పయామి.)

శ్లో॥ దశాంగం గుగ్గులోపేతం సుగంధం సుమనోహరం।
ఉమాసుత నమస్తుభ్యం గృహాణ వరదోభవ॥
శ్రీగణాధిపతయే నమః ధూపమాఘ్రాపయామి॥ (అని ధూపము వేయవలెను.)

శ్లో॥ సాజ్యం త్రివర్తిసంయుక్తం, వహ్నినాజ్యోతితం, మయా।
గృహాణ మంగళం దీపం ఈశపుత్ర నమోస్తు తే॥
శ్రీగణాధిపతయేనమః దీపం దర్శయామి॥
(అని త్రివర్తి దీపమును, అనగా కైవత్తులు వెలిగించవలెను.)



శ్లో॥ సుగంధాన్సుకృతాం శ్చైవ మోదకాన్ ఘృతపాచితాన్
నైవేద్యం గృహ్యతాం దేవ చణముద్గైః ప్రకల్పితాన్॥

శ్లో॥ భక్ష్యం భోజ్యం చ లేహ్యం చ, చోష్యం పానీయమేవ చ।
ఇదం గృహాణ నైవేద్యం, మయా దత్తం వినాయక॥
ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య
ధీమహి ధియో యో నః ప్రచోదయాత్॥
సత్యంత్వర్తేన పరిషించామి, (అని నీళ్లు చుట్టూ త్రిప్పవలెను.)
అమృతమస్తు (అని నీళ్లు పళ్లెరములో వదలవలయును.)
అమృతోపస్తరణమసి స్వాహా (అని చెప్పవలెను.)
ఓం ప్రాణాయ స్వాహా, ఓం అపానాయ స్వాహా,
ఓం వ్యానాయ స్వాహా, ఓం ఉదానాయ స్వాహా,
ఓం సమానాయ స్వాహా, ఓం బ్రహ్మణే స్వాహా,
ఓం మహాగణాధిపతయే నమః॥ నివేదయామి,
శ్రీగణాధిపతయేనమః నైవేద్యం సమర్పయామి॥
(అని నైవేద్య ద్రవ్యమును స్వామికి నివేదన చూపవలయును.)
(మధ్యే మధ్యే పానీయం సమర్పయామి, అమృతాపిధానమసి, ఉత్తరాపోశనం
సమర్పయామి, హస్తౌ ప్రక్షాళయామి, పాదౌ ప్రక్షాళయామి,
శుద్ధాచమనీయం సమర్పయామి)

శ్లో॥ పూగీఫల సమాయుక్తం, నాగవల్లీదళై ర్యుతం।
కర్పూరచూర్ణ సంయుక్తం, తాంబూలం ప్రతిగృహ్యతాం
శ్రీగణాధిపతయేనమః తాంబూలం సమర్పయామి॥
(అని తాంబూలం యివ్వవలెను.)



శ్లో॥ సచ్చిదానంద విఘ్నేశ పుష్కలాని ధనాని చ
భూమ్యాం స్థితాని భగవన్ స్వీకురుష్వ వినాయక॥
శ్రీగణాధిపతయే నమః సువర్ణపుష్పం సమర్పయామి॥

శ్లో॥ ఘృతవర్తిసహస్రైశ్చ కర్పూరశకలై స్తథా
నీరాజనం మయా దత్తం గృహాణ వరదో భవ॥
శ్రీగణాధిపతయే నమః నీరాజనం సమర్పయామి॥
గణాధిప నమస్తేస్తు ఉమాపుత్రాఘనాశన
వినాయకేశతనయ సర్వసిద్ధి ప్రదాయక॥
ఏకదంతైకవదన తథా మూషికవాహన।
కుమారగురవే తుభ్యం అర్పయామి సుమాంజలిం॥
శ్రీగణాధిపతయే నమః మంత్రపుష్పం సమర్పయామి॥



శ్లో॥ ప్రదక్షిణం కరిష్యామి సతతం మోదకప్రియ
నమస్తే విఘ్నరాజాయ నమస్తే విఘ్ననాశన॥
శ్రీగణాధిపతయే నమః ప్రదక్షిణ నమస్కారాన్సమర్పయామి॥

(అని ముమ్మారు ఆత్మప్రదక్షిణ నమస్కారములు చేసి అక్షతలు, నీళ్లు దేవుని పాదాల వద్ద వదిలిపెట్టి అక్షతలు శిరస్సున నుంచుకోవలెను.)

శ్లో॥ అర్ఘ్యం గృహాణ హేరంబ సర్వభద్ర ప్రదాయక
గంధపుష్పాక్షతైర్యుక్తం పాత్రస్థం పాపనాశనమ్॥
శ్రీగణాధిపతయే నమః పునరర్ఘ్యం సమర్పయామి॥



(ఇట్లు 3 పర్యాయములకు తక్కువ లేకుండా యీ శ్లోకమును చెప్పి అక్షతలు, నీళ్లు పళ్లెములో వదలవలెను.)

శ్లో॥ యం బ్రహ్మ వేదాంత విదోవదంతి పరం ప్రధానం పురుషం తథాన్యే,
విశ్వోద్గతేః కారణమీశ్వరం వా తస్మై నమో విఘ్నవినాయకాయ॥

శ్లో॥ గణేశాయ నమస్తుభ్యం నమస్తే విఘ్ననాశక।
ఈప్సితం మే ఫలం దేహి పరత్ర చ పరాంగతిం॥

శ్లో॥ వినాయక నమస్తుభ్యం సతతం మోదకప్రియ
నిర్విఘ్నం కురు మే దేవ సర్వకార్యేషు సర్వదా॥
(అని వినాయకుని ప్రార్థన నమస్కారము చేయవలెను.)

## క్షమార్పణ

యస్యస్మృత్యా చ నామోక్త్యా, తపః పూజా క్రియాదిషు న్యూనం సంపూర్ణతాం యాతి, సద్యో వందే గణాధిప, మంత్రహీనం, క్రియాహీనం, భక్తిహీనం, గణాధిప యత్పూజితం, మయా దేవ, పరిపూర్ణం తదస్తు తే॥

శ్లో॥ అన్యథా శరణం నాస్తి, త్వమేవ శరణం మమ।
తస్మా త్కారుణ్యభావేన రక్షరక్ష వినాయక॥
అనయా ధ్యాన మావాహనాది షోడశోపచార పూజయా,
అవసర నైవేద్యేనచ, మహానైవేద్యేనచ, భగవాన్ సర్వాత్మకః॥
శ్రీగణాధిపతిదేవతా సుప్రీతా సుప్రసన్నా వరదా భవతు
ఏతత్ఫలం శ్రీ పరమేశ్వరార్పణమస్తు
(అని ఉదకమును పళ్లెరములో నుంచవలెను.)



**వినాయకచవితినాడు చంద్రుని జూచిన దోష పరిహారమగుటకు యీ క్రింది శ్లోకము, పద్యములు అందరు చదువుకొనవలెను.**



శ్లో॥ సింహః ప్రసేన మవధీః సింహో జాంబవతా హతః।
సుకుమారక మారోదీ। స్తవహ్యేషశ్యమంతకః॥

క. సత్రాజిత్తు నిశాచరు।
శత్రునకుం గీడు సేసి సద్వినయముతోఁ
బుత్రి శ్యమంతకమణియును।
మైత్రిం గొని తెచ్చియిచ్చె, మనుజాధీశా॥

క. ఘనుఁడు భగవంతుడీశ్వరుఁ
డనఘుఁడు మణి దెచ్చి యిచ్చినట్టి కథనమున్॥
వినినఁ బఠించినఁ దలచిన
జనులకు దుర్యశముఁ బాపసంఘముఁ దలఁగున్

# అథ ఏకవింశతి పత్రపూజా

(21 రకాల ఆకులతో పూజ చేయవలెను)



1. ఓం సుముఖాయ నమః మాచీపత్రం సమర్పయామి (మాచిపత్రి)
2. ఓం గణాధిపాయ నమః బృహతీపత్రం సమర్పయామి (వాకుడాకు)
3. ఓం ఉమాపుత్రాయ నమః, బిల్వపత్రం సమర్పయామి (మారేడు)
4. ఓం గజాననాయ నమః దూర్వాయుగ్మం సమర్పయామి (గరికె)
5. ఓం హరసూనవే నమః దత్తూరపత్రం సమర్పయామి (ఉమ్మెత్త)
6. ఓం లంబోదరాయ నమః బదరీపత్రం సమర్పయామి (రేగు ఆకు)
7. ఓం గుహాగ్రజాయ నమః అపామార్గపత్రం సమర్పయామి (ఉత్తరేణి)
8. ఓం గజకర్ణాయ నమః తులసీపత్రం సమర్పయామి(తులసీ)
9. ఓం ఏకదంతాయ నమః, చూతపత్రం సమర్పయామి (మామిడాకు)
10. ఓం వికటాయ నమః కరవీరపత్రం సమర్పయామి (గన్నేరు)
11. ఓం భిన్నదన్తాయ నమః విష్ణుక్రాన్తపత్రం సమర్పయామి (విష్ణుక్రాంతము)
12. ఓం వటవేనమః దాడిమీపత్రం సమర్పయామి (దానిమ్మాకు)
13. ఓం సర్వేశ్వరాయ నమః దేవదారుపత్రం సమర్పయామి (దేవదారి ఆకు)
14. ఓం ఫాలచంద్రాయ నమః మరువకపత్రం సమర్పయామి (మరువము)
15. ఓం హేరమ్బాయ నమః సిన్దువారపత్రం సమర్పయామి (వావిలాకు)
16. ఓం శూర్పకర్ణాయ నమః జాజీపత్రం సమర్పయామి (జాజి ఆకు)
17. ఓం సురాగ్రజాయ నమః గణ్డకీపత్రం సమర్పయామి (అడవిమొల్ల)
18. ఓం ఇభవక్త్రాయ నమః శమీపత్రం సమర్పయామి (జమ్మిపత్రి)
19. ఓం వినాయకాయ నమః అశ్వత్థపత్రం సమర్పయామి (రావిపత్రి)
20. 18. ఓం సురసేవితాయ నమః అర్జునపత్రం సమర్పయామి (మద్దిఆకు)
21. ఓం కపిలాయ నమః అర్కపత్రం సమర్పయామి (జిల్లేడాకు)

శ్రీ గణేశ్వరాయ నమః ఏకవింశతి పత్రాణి సమర్పయామి
(అని 21 పత్రములు పూజ పూర్తి చేయవలెను.)

## అథ అంగపూజా

ఓం గణేశాయ నమః పాదౌ పూజయామి (పాదములు)
ఓం ఏకదంతాయ నమః గుల్ఫౌపూజయామి (మడిమలు)
ఓం శూర్పకర్ణాయ నమః జానునీ పూజయామి (మోకాళ్లు)
ఓం విఘ్నరాజాయ నమః జంఘే పూజయామి (పిక్కలు)
ఓం ఆఖువాహనాయ నమః ఊరూ పూజయామి (తొడలు)
ఓం హేరంబాయ నమః కటిం పూజయామి (పిఱుఁదు)
ఓం లంబోదరాయ నమః ఉదరం పూజయామి (బొజ్జ)
ఓం గణనాథాయ నమః నాభిం పూజయామి (పొక్కిలి)
ఓం గణేశాయ నమః హృదయం పూజయామి (ఱొమ్ము)
ఓం స్థూలకంఠాయ నమః, కంఠం పూజయామి (కంఠము)
ఓం స్కందాగ్రజాయ నమః స్కందౌ పూజయామి (మూపులు)
ఓం పాశహస్తాయ నమః హస్తౌ పూజయామి (చేతులు)
ఓం గజవక్త్రాయ నమః వక్త్రం పూజయామి (ముఖము)
ఓం విఘ్నహంత్రే నమః నేత్రే పూజయామి (కన్నులు)
ఓం శూర్పకర్ణాయ నమః కర్ణౌ పూజయామి (చెవులు)
ఓం ఫాలచంద్రాయ నమః లలాటం పూజయామి (నొసలు)
ఓం సర్వేశ్వరాయ నమః శిరః పూజయామి (తల)
ఓం విఘ్నరాజాయ నమః సర్వాంగాని పూజయామి
(అన్ని యంగములు)

## గణేశ పంచరత్నమ్

ముదాకరాత్తమోదకం సదా విముక్తిసాధకం కలాధరావతంసకం విలాసిలోకరక్షకమ్।
అనాయకైకనాయకం వినాశితేభదైత్యకం నతాశుభాశునాశకం నమామి తం వినాయకమ్॥ 1

నతేతరాతిభీకరం నవోదితార్కభాస్వరం నమత్సురారినిర్జరం నతాధికాపదుద్ధరమ్।
సురేశ్వరం నిధీశ్వరం గజేశ్వరం గణేశ్వరం మహేశ్వరం తమాశ్రయే పరాత్పరం నిరంతరమ్॥ 2

సమస్తలోకశంకరం నిరస్తదైత్యకుంజరం దరేతరోదరం వరం వరేభవక్త్రమక్షరమ్।
కృపాకరం క్షమాకరం ముదాకరం యశస్కరం మనస్కరం నమస్కృతాం నమస్కరోమి భాస్వరమ్॥ 3

అకించనార్తిమార్జనం చిరంతనోక్తిభాజనం పురారిపూర్వనందనం సురారిగర్వచర్వణమ్।
ప్రపంచనాశభీషణం ధనంజయాదిభూషణం కపోలదానవారణం భజే పురాణవారణమ్॥ 4

నితాంతకాంతదంతకాంతి మంతకాంతకాత్మజం అచింత్యరూప మంతహీన మంతరాయకృంతనమ్।
హృదంతరే నిరంతరం వసంతమేవ యోగినాం తమేకదంతమేవ తం విచిన్తయామి సంతతమ్॥ 5

### ఫలశ్రుతి

మహాగణేశపంచరత్న మాదరేణ యోన్వహం ప్రజల్పతి ప్రభాతకే హృది స్మరన్ గణేశ్వరమ్।
అరోగతా మదోషతాం సుసాహితీం సుపుత్రతాం సమాహితాయురష్టభూతి మభ్యుపైతి సోచిరాత్॥

# గణేశ కవచమ్

## గౌరీ ఉవాచ

ఏషోతి చపలో దైత్యాన్ బాల్యేపి నాశయత్యహో।
అగ్రే కిం కర్మ కర్తేతి న జానే మునిసత్తమ॥ 1

దైత్యా నానావిధా దుష్టా స్సాధు దేవద్రుమః ఖలాః।
అతోస్య కంఠే కించిత్త్వం రక్షార్థం బద్ధుమర్హసి॥ 2

## మునిరువాచ

ధ్యాయేత్సింహగతం వినాయకమముం దిగ్బాహు మాద్యే యుగే
త్రేతాయాం తు మయూరవాహన మముం షడ్బాహుకం సిద్ధిదమ్।
ద్వాపారే తు గజాననం యుగభుజం రక్తాంగరాగం విభుం
తుర్యే తు ద్విభుజం సితాంగరుచిరం సర్వార్థదం సర్వదా॥ 3

వినాయక శ్శిఖాం పాతు పరమాత్మా పరాత్పరః।
అతిసుందరకాయస్తు మస్తకం సుమహోత్కటః॥ 4

లలాటం కశ్యపః పాతు భ్రూయుగం తు మహోదరః।
నయనే ఫాలచంద్రస్తు గజాస్యస్త్వోష్ఠ పల్లవౌ॥ 5

జిహ్వాం పాతు గజక్రీడ శ్చుబుకం గిరిజాసుతః।
వాచం వినాయకః పాతు దంతాన్ రక్షతు దుర్ముఖః॥ 6

శ్రవణౌ పాశపాణిస్తు నాసికాం చింతితార్థదః।
గణేశస్తు ముఖం పాతు కంఠం పాతు గణాధిపః॥ 7

స్కంధౌ పాతు గజస్కంధః స్తనౌ విఘ్నవినాశనః।
హృదయం గణనాథస్తు హేరంబో జఠరం మహాన్॥ 8

ధరాధరః పాతు పార్శ్వౌ పృష్ఠం విఘ్నహర శ్శుభః।
లింగం గుహ్యం సదా పాతు వక్రతుండో మహాబలః॥ 9

గజక్రీడో జానుజంఘే ఊరూ మంగళకీర్తిమాన్।
ఏకదంతో మహాబుద్ధిః పాదౌ గుల్ఫౌ సదావతు॥ 10



క్షిప్రప్రసాదనో బాహుపాణీ ఆశాప్రపూరకః।
అంగులీశ్చ నఖాన్ పాతు పద్మహస్తోరినాశనః॥ 11

సర్వాంగాని మయూరేశో విశ్వవ్యాపీ సదావతు।
అనుక్తమపి యత్ స్థానం ధూమకేతుః సదావతు॥ 12

ఆమోదస్త్వగ్రతో పాతు ప్రమోదః పృష్ఠతోవతు।
ప్రాచ్యాం రక్షతు బుద్ధీశ ఆగ్నేయ్యాం సిద్ధిదాయకః॥ 13

దక్షిణాస్యామ్ ఉమాపుత్రో నైఋత్యాం తు గణేశ్వరః।
ప్రతీచ్యాం విఘ్నహర్తావ్యా ద్వాయవ్యాం గజకర్ణకః॥ 14

కౌబేర్యాం నిధిపః పాయాదీశాన్యామీశనందనః।
దివావ్యా దేకదంతస్తు రాత్రౌ సంధ్యాసు విఘ్నహృత్॥ 15

రాక్షసాసుర వేతాల గ్రహ భూత పిశాచతః।
పాశాంకుశధరః పాతు రజః సత్త్వ తమః స్మృతిః॥ 16

జ్ఞానం ధర్మం చ లక్ష్మీం చ లజ్జాం కీర్తిం తథా కులమ్।
వపు ర్ధనం చ ధాన్యం చ గృహం దారా స్సుతాన్ సఖీన్॥ 17

సర్వాయుధధరః పౌత్రాన్ మయూరేశో2వతాత్ సదా।
కపిలో2జాదికం పాతు గజాశ్వాన్వికటో వతు॥ 8

## ఫలశ్రుతి

భూర్జపత్రే లిఖిత్వేదం యః కంఠే ధారయేత్ సుధీః।
న భయం జాయతే తస్య యక్ష రక్షః పిశాచతః॥ 9

త్రిసంధ్యం జపతే యస్తు వజ్రసారతనుర్భవేత్।
యాత్రాకాలే పఠేద్యస్తు నిర్విఘ్నేన ఫలం లభేత్॥ 0

యుద్ధకాలే పఠేద్యస్తు విజయం చాప్నుయాద్ధ్రువమ్।
మారణోచ్చాటనాకర్ష స్తంభ మోహన కర్మణి॥ 1

సప్తవారం జపేదేతద్దినానా మేకవింశతిమ్।
తత్తత్ఫలమవాప్నోతి సాధకో నాత్రసంశయః॥ 2

ఏకవింశతివారం చ పఠే త్తావద్దినాని యః।
కారాగృహగతం సద్యో రాజ్ఞా వధ్యం చ మోచయేత్॥ 3

రాజదర్శనవేలాయాం పఠేదేతత్ త్రివారతః।
స రాజానం వశం నీత్వా ప్రకృతీశ్చ సభాం జయేత్॥ 4

ఇదం గణేశకవచం కశ్యపేన సమీరితమ్।
ముద్గలాయ చ తే నాథ మాండవ్యాయ మహర్షయే॥ 5

మహ్యం స ప్రాహ కృపయా కవచం సర్వసిద్ధిదమ్।
న దేయం భక్తిహీనాయ దేయం శ్రద్ధావతే శుభమ్॥ 6

యస్యానేన కృతా రక్షా న బాధాస్య భవేత్ క్వచిత్।
రాక్షసాసుర బేతాళ దైత్య దానవసంభవాః॥ 7

**ఇతి శ్రీగణేశపురాణే శ్రీ గణేశకవచం సంపూర్ణమ్**



# సంకటనాశన గణేశ స్తోత్రం

## నారద ఉవాచ

ప్రణమ్య శిరసా దేవం గౌరీపుత్రం వినాయకమ్।
భక్తావాసం స్మరేన్నిత్యం ఆయుష్కామార్థసిద్ధయే॥ 1

ప్రథమం వక్రతుండం చ ఏకదంతం ద్వితీయకమ్।
తృతీయం కృష్ణపింగాక్షం గజవక్త్రం చతుర్థకమ్॥ 2

లంబోదరం పంచమం చ షష్ఠం వికటమేవ చ।
సప్తమం విఘ్నరాజేంద్రం ధూమ్రవర్ణం తథాష్టమమ్॥ 3

నవమం ఫాలచంద్రం చ దశమం తు వినాయకమ్।
ఏకాదశం గణపతిం ద్వాదశం తు గజాననమ్॥ 4

## ఫలశ్రుతి

ద్వాదశైతాని నామాని త్రిసంధ్యం యః పఠేన్నరః।
న చ విఘ్నభయం తస్య సర్వసిద్ధికరః ప్రభుః॥ 5

విద్యార్థీ లభతే విద్యాం ధనార్థీ లభతే ధనమ్।
పుత్రార్థీ లభతే పుత్రా న్మోక్షార్థీ లభతే గతిమ్॥ 6

జపేద్గణపతిస్తోత్రం షడ్భిర్మాసైః ఫలం లభేత్।
సంవత్సరేణ సిద్ధిం చ లభతే నాత్ర సంశయః॥ 7

అష్టానాం బ్రాహ్మణానాం చ లిఖిత్వా యః సమర్పయేత్।
తస్య విద్యా భవేత్సర్వా గణేశస్య ప్రసాదతః ॥ 8

# శ్రీ వినాయక వ్రత కథ

*వ్రత కథ చెప్పుకునే ముందు కొన్ని అక్షతలు చేతిలో ఉంచుకోవాలి కథ పూర్తయిన తరవాత వాటిని శిరసుపై వేసుకోవాలి.*

పూర్వం చంద్రవంశానికి చెందిన ధర్మరాజు జ్ఞాతుల వలన సిరిసంపదలన్నీ పోగొట్టుకున్నాడు. భార్యతోనూ, తమ్ములతోనూ వనవాసం చేస్తూ ఒకనాడు నైమిశారణ్యానికి చేరుకున్నాడు. అక్కడ శౌనకాది రుషులకు అనేక పురాణ రహస్యాలను బోధిస్తున్న సూతమహామునిని దర్శించి, నమస్కరించి "రుషివర్యా, మేము రాజ్యాధికారాన్నీ సమస్త వస్తు వాహనాలనూ పోగొట్టుకున్నాం. ఈ కష్టాలన్నీ తీరి, పూర్వవైభవం పొందేలా ఏదైనా సులభమైన వ్రతాన్ని చెప్పండి" అని ప్రార్థించాడు. అప్పుడు సూతుడు ధర్మరాజుకు... వినాయకవ్రతం చేస్తే కష్టాలు తొలగిపోయి, సమస్త సౌఖ్యాలూ కలుగుతాయంటూ ఇలా చెప్పసాగాడు.

"ఒకసారి కుమారస్వామి పరమశివుణ్ణి దర్శించి 'తండ్రీ మానవులు ఏ వ్రతం చేయడం వలన వంశవృద్ధిని పొంది, సమస్త కోరికలూ తీరి, సకల శుభాలనూ విజయాలనూ వైభవాలనూ పొందగలుగుతారో అటువంటి వ్రతాన్ని చెప్పండి' అని కోరాడు. అందుకు శివుడు 'నాయనా! సర్వసంపత్కరము, ఉత్తమము, ఆయుష్కామ్యార్థ సిద్ధిప్రదమూ అయిన వినాయక వ్రతమనేదొకటుంది. దీన్ని భాద్రపద శుద్ధ చవితినాడు ఆచరించాలి. ఆ రోజు ఉదయమే నిద్రలేచి, స్నానం చేసి, నిత్యకర్మలు నెరవేర్చుకుని తమ శక్తిమేరకు బంగారంతోగానీ, వెండితో గానీ లేదా మట్టితోగానీ విఘ్నేశ్వరుడి బొమ్మను చేసి, తమ ఇంటికి ఉత్తర దిక్కులో బియ్యాన్ని పోసి మండపాన్ని నిర్మించి, అష్టదళ పద్మాన్ని ఏర్పరచాలి. అందులో గణేశుని ప్రతిమను ప్రతిష్ఠించాలి. అనంతరం శ్వేతగంధాక్షతలు, పుష్పాలు, పత్రాలతో పూజించి, ధూపదీపాలను, వెలగ, నేరేడు మొదలైన ఫలములను, రకమునకు ఇరవైఒకటి చొప్పున నివేదించాలి. నృత్య, గీత, వాద్య పురాణ పఠనాదులతో పూజను ముగించి, యథాశక్తి వేదవిదులైన బ్రాహ్మణులకి దక్షిణ, తాంబూలాదులు ఇవ్వాలి. బంధుజనంతో కలిసి భక్ష్య భోజ్యాదులతో భోజనం చేయాలి. మరునాడు ఉదయం స్నానసంధ్యలు పూర్తిచేసుకుని గణపతికి పున:పూజ చేయాలి. అన్ని వ్రతాల్లోకీ అత్యుత్తమమైన ఈ వ్రతం త్రిలోక ప్రసిద్ధమై దేవముని గంధర్వాదులందరిచేతా ఆచరింపబడింది' అని పరమశివుడు కుమారస్వామికి చెప్పాడు.



కనుక ధర్మరాజా, నువ్వు కూడా ఈ వ్రతాన్ని ఆచరించినట్లయితే-నీ శత్రువులను జయించి సమస్త సుఖాలనూ పొందుతావు. గతంలో విదర్భ యువరాణి దమయంతి ఈ వ్రతం చేయడం వల్లనే... తాను ప్రేమించిన నలమహారాజును పెళ్లాడ గలిగింది. శ్రీకృష్ణుడంతటివాడు ఈ వ్రతం చేయడం వల్లనే శ్యమంతకమణితోబాటుగా జాంబవతీ సత్యభామలనే ఇద్దరు కన్యామణులను కూడా పొందగలిగాడు. ఆ కథ చెబుతాను విను" అంటూ ఇలా చెప్పసాగాడు.

"పూర్వం గజముఖుడయిన గజాసురుడు శివుడి కోసం తపస్సు చేశాడు. అతని తపస్సునకు మెచ్చి పరమేశ్వరుడు



ప్రత్యక్షమై వరం కోరుకోమన్నాడు గజాసురుడు 'స్వామీ నువ్వు నా ఉదరమందే నివసించాలి' అని కోరాడు. దాంతో భక్తసులభుడైన శివుడు అతడి కుక్షియందు ఉండిపోయాడు. జగన్మాత పార్వతి భర్తను వెదుకుతూ ఆయన గజాసురుని కడుపులో ఉన్నాడని తెలుసుకుంది. ఆయన్ను దక్కించుకునే ఉపాయం కోసం శ్రీ మహావిష్ణువును ప్రార్థించినది. శ్రీహరి బ్రహ్మాది దేవతలను పిలిపించి చర్చించాడు. గజాసుర సంహారానికి గంగిరెద్దు మేళమే తగినదని నిర్ణయించారు. నందీశ్వరుణ్ణి గంగిరెద్దుగా అలంకరించారు. బ్రహ్మాది దేవతలందరూ తలకొక వాయిద్యాన్ని ధరించారు. మహావిష్ణువు చిరుగంటలు, సన్నాయి ధరించాడు. గజాసుర పురానికి వెళ్ళి గంగిరెద్దును ఆడిస్తుండగా గజాసురుడది విని, వారిని పిలిపించి తన భవనం ఎదుట గంగిరెద్దును ఆడించమని కోరాడు. బ్రహ్మాది దేవతలు రసరమ్యంగా వాద్యాలను వాయిస్తుండగా జగన్నాటక సూత్రధారియైన హరి చిత్రవిచిత్రంగా గంగిరెద్దును ఆడించాడు.

గజాసురుడు పరమానందభరితుడై 'ఏమి కావాలో కోరుకోండి... ఇస్తాను' అన్నాడు. అంతట శ్రీహరి గజాసురుణ్ణి సమీపించి 'ఇది శివుని వాహనమైన నంది, శివుణ్ణి కనుగొనడానికి వచ్చింది, శివుణ్ణి అప్పగించు' అని కోరాడు. ఆ మాటలకు గజాసురుడు నివ్వెరపోయాడు. వచ్చినవాడు రాక్షసాంతకుడైన శ్రీహరి అని తెలుసుకున్నాడు. తనకు మరణం నిశ్చయమనుకున్నాడు. తన గర్భంలో ఉన్న పరమేశ్వరుణ్ణి ఉద్దేశించి 'స్వామీ, నా శిరస్సును త్రిలోక పూజ్యముగా చేసి, నా చర్మాన్ని నువ్వు ధరించు' అని ప్రార్థించాడు. తన గర్భంలో ఉన్న శివుణ్ణి తీసుకోవచ్చునని విష్ణుమూర్తికి అంగీకారం తెలియజేశాడు. అంత శ్రీవారి నందిని ప్రేరేపించగా, నంది తన కొమ్ములతో గజాసురుని ఉదరాన్ని చీల్చాడు. బ్రహ్మాది దేవతలకు వీడ్కోలు చెప్పి శ్రీహరి వైకుంఠానికి వెళ్ళగా, శివుడు నందినెక్కి కైలాసానికి వెళ్ళాడు.

## వినాయకోత్పత్తి

కైలాసంలో పార్వతి భర్త రాకను గురించి విని సంతోషించింది. స్వాగతం చెప్పేందుకు స్నానాలంకార ప్రయత్నంలో తనకై ఉంచిన నలుగుపిండితో పరధ్యా నముగా ఒక ప్రతిమను చేసింది. అది చూడముచ్చటైన బాలుడుగా కనిపించింది. దానికి ప్రాణం పోయాలని పించి, తన తండ్రి ద్వారా పొందిన మంత్రంతో ఆ ప్రతిమకు ప్రాణప్రతిష్ఠ చేసి లోపలకు వెళ్ళింది. కాసేపటికి శివుడు వచ్చాడు. వాకిట్లో ఉన్న బాలుడు పరమశివుణ్ణి అభ్యంతర మందిరంలోనికి పోనివ్వకుండా అడ్డుకున్నాడు. తన ఇంట్లో తనకే అవరోధమా అని శివుడు కోపంతో రగిలిపోయాడు. రౌద్రంతో ఆ బాలుని శిరచ్ఛేదం చేసి, లోపలికి వెళ్ళాడు. జరిగింది తెలుసుకుని పార్వతి విలపించింది. శివుడు కూడా చింతించాడు. వెంటనే తనవద్దనున్న గజాసురుని శిరస్సును ఆ బాలుడి మొండే నికి అతికించి ఆ శిరస్సుకు శాశ్వతత్వాన్నీ త్రిలోక పూజ్యతనూ కలిగించాడు. ఆ తర్వాత శివ పార్వతులకు కుమారస్వామి జన్మించాడు.



## విఘ్నేశాధిపత్యం

ఒకనాడు దేవతలు, మునులు, మానవులు, పరమేశ్వరుని సేవించి విఘ్నములకు ఒక అధిపతిని ఇమ్మని కోరారు. గజాననుడు తాను జ్యేష్ఠుడను ఒక అధిపతిని ఇమ్మని కోరారు.

గజాననుడు తాను జ్యేష్ఠుడను గనుక ఆధిపత్యం తనకు ఇమ్మని కోరాడు. గజాననుడు మరుగుజ్జువాడు, అనర్హుడు, అసమర్థుడు కాబట్టి ఆధిపత్యం తనకే ఇవ్వాలని కుమారస్వామి తండ్రిని వేడుకున్నాడు.

అందుకు శివుడు తన కుమారులను ఉద్దేశించి 'మీ ఇరువురిలో ఎవరు ముల్లోకములలోని పవిత్ర నదులన్నింటిలో స్నానం చేసి ముందుగా నా వద్దకు వస్తారో వారికి ఈ ఆధిపత్యం లభిస్తుం' దని చెప్పాడు. అంత కుమారస్వామి వెంటనే బయలుదేరాడు. గజాననుడు అచేతనుడయ్యాడు. మందగమనుడైన తాను ముల్లోకాల్లోని నదులన్నింటిలో వేగంగా స్నానం చేసి రావడం కష్టసాధ్యమనీ తరుణోపాయం చెప్పమనీ తండ్రిని వేడుకున్నాడు.

వినాయకుని బుద్ధి సూక్ష్మతకు మురిసిపోయిన శివుడు నారాయణ మంత్రాన్ని అనుగ్రహించాడు. నారములు అనగా జలములు. జలములన్నీ నారాయణుని అధీనములు – అనగా నారాయణ మంత్రం అధీనంలో ఉంటాయి. వినాయకుడు ఆ మంత్రం చదువుతూ తల్లిదండ్రుల చుట్టూ ప్రదక్షిణం చేయడం ప్రారంభించాడు. ఆ మంత్ర ప్రభావాన ప్రతి తీర్థంలోనూ కుమారస్వామి కన్నా ముందే వినాయకుడు ప్రత్యక్షం కావడం ప్రారంభించాడు. ఇలా మూడు కోట్ల యాభై లక్షల నదులలో వినాయకుడే ముందుగా స్నానమాచరించడం చూసి కుమారస్వామి ఆశ్చర్యపడి కైలాసానికి వెళ్ళాడు. తండ్రి పక్కన ఉన్న గజాననుణ్ణి చూసి, నమస్కరించి 'తండ్రీ, అన్నగారి మహిమ తెలియక ఆధిపత్యం అడిగాను, క్షమించండి. ఈ ఆధిపత్యం అన్నగారికే ఇవ్వండి' అని ప్రార్థించాడు.



## చంద్రుని పరిహాసం

అంత పరమేశ్వరుడు భాద్రపద శుద్ధ చవితినాడు గజాననునికి విఘ్నాధిపత్యం ఇచ్చాడు. ఆనాడు సర్వదేశస్థులు విఘ్నేశ్వరునికి కుడుములు, ఉండ్రాళ్లు మొదలైన పిండివంటలు, టెంకాయలు, తేనె, అరటిపండ్లు, పానకం, వడపప్పు మొదలైనవి సమర్పించి పూజించగా విఘ్నేశ్వరుడు సంతుష్టుడై కొన్ని భక్షించి, కొన్ని వాహనమునకిచ్చి, కొన్ని చేత ధరించి సూర్యాస్తమయ వేళకు కైలాసానికి వెళ్ళి తల్లిదండ్రులకు ప్రణామం చేయబోయాడు. ఉదరం భూమికానిన చేతులు భూమి కానక ఇబ్బందిపడుతుండగా, శివుని శిరమందున్న చంద్రుడు వినాయకుడి అవస్థచూసి నవ్వాడు. రాజదృష్టి సోకిన రాళ్లు కూడా నుగ్గవుతాయి అన్నట్లు విఘ్నదేవుని ఉదరం పగిలి, లోపలున్న కుడుములన్నీ ఆ ప్రదేశంలో పడ్డాయి. అతడు మృతి చెందాడు. అది చూసి పార్వతి ఆగ్రహంతో చంద్రుని చూసి, 'పాపాత్ముడా, నీ దృష్టి తగిలి నా కుమారుడు మ–రణించాడు కాబట్టి నిన్ను చూసినవారు పాపాత్ములై నీలాపనిందలు పొందుదురు గాక' అని శపించింది.

## రుషిపత్నులకు నీలాపనిందలు

ఆ సమయంలో సప్తమహర్షులు యజ్ఞం చేస్తూ తమ భార్యలతో అగ్నిప్రదక్షిణం చేస్తున్నారు. అగ్నిదేవుడు రుషిపత్నులను మోహించి, శాపభయంతో ఆశక్తుడై క్షీణించడం ప్రారంభించాడు. అగ్ని భార్యయైన స్వాహాదేవి అది గ్రహించి అరుంధతి రూపము కాక, మిగిలిన రుషిపత్నుల రూపం ధరించి పతిని సంతోషపెట్టేందుకు ప్రయత్నించింది. అగ్నిదేవునితో ఉన్నవాళ్లు తమ భార్యలేయని శంకించి, రుషులు తమ భార్యలను విడనాడారు. రుషిపత్నులు చంద్రుని చూడడం వల్లే వారికి ఈ నీలాపనింద కలిగింది. రిషిపత్నులకు వచ్చిన ఆపదను దేవతలూ మునులూ పరమేశ్వరునికి తెలుపగా, అతడు అగ్నిహోత్రుని భార్యయే రుషిపత్నుల రూపం ధరించిందని చెప్పి రుషులను సమాధానపరిచాడు. అప్పుడు బ్రహ్మ కైలాసానికి వచ్చి, మృతుడై పడి ఉన్న విఘ్నేశ్వరుణ్ణి బతికించాడు. అంత దేవాదులు 'పార్వతీ, నీ శాపంవల్ల ముల్లోకాలకూ కీడు వాటిల్లుతోంది. ఉపసంహరించుకోవా'లని ప్రార్థించాడు. 'వినాయకచవితినాడు మాత్రమే చంద్రుని చూడరాదు' అని శాపాన్ని సడలించింది.

## శ్యమంతకోపాఖ్యానం

ద్వాపరయగంలో భాద్రపద శుద్ధ చవితినాటి రాత్రి.... క్షీరప్రియుడైన శ్రీకృష్ణుడు ఆకాశం వంక చూడకుండా గోశాలకు పోయి పాలుపిదుకుతున్నాడు. అనుకోకుండా పాలలో చంద్రుని ప్రతిబింబాన్ని చూసి 'అయ్యో... నా కెలాంటి అపనింద రానున్నదో అనుకున్నాడు. కొన్నాళ్లకు సత్రాజిత్తు



సూర్యుని వరంతో శమంతకమణిని సంపాదించి ద్వారకా పట్టణానికి శ్రీకృష్ణ దర్శనార్థమై వెళ్ళాడు. శ్రీకృష్ణుడు ఆ మణిని రాజుకిమ్మని అడగ్గా ఇవ్వనన్నాడు.

సాత్రాజిత్తు, తరవాత ఒకరోజు సత్రాజిత్తు తమ్ముడు ప్రసేనుడు ఆ మణిని ధరించి వేటకు వెళ్ళాడు. ఒక సింహం దాన్ని మాంసఖండమనుకుని అతణ్ణి చంపి, మణిని తీసుకుపోతోంది. అప్పుడు ఒక భల్లూకం ఆ సింహాన్ని చంపి, మణిని తన కుమార్తె జాంబవతికి ఇచ్చింది. ఆ తరవాత మణికోసం తన తమ్ముణ్ణి కృష్ణుడే చంపాడని సత్రాజిత్తు పట్టణంలో చాటించాడు. అది విన్న కృష్ణుడు... చవితి చంద్రుణ్ణి చూసిన దోష ఫలమే ఇది అనుకున్నాడు. దాన్ని పోగొట్టుకునేందుకు బంధు సమేతుడై అడవికి వెళ్లి వెదకగా ఒకచోట ప్రసేనుని కళేబరం, సింహం కాలిజాడలు, ఎలుగుబంటి అడుగులు కనిపించాయి. ఆ దారినే వెళ్తూ ఒక పర్వత గుహద్వారాన్ని చూసి కృష్ణుడు గుహ లోపలికి వెళ్లి మణిని చూశాడు. దాన్ని తీసుకుని వస్తుండగా ఒక యువతి ఏడవడం ప్రారంభించింది. అది చూసి, జాంబవంతుడు కృష్ణుడితో తలపడ్డారు. ఇద్దరి మధ్యా ఇరవై ఎనిమిది రోజులు యుద్ధం జరిగింది. తనని ఓడిస్తున్న వ్యక్తి శ్రీరాముడే అని తెలుసుకుని 'దేవా త్రేతాయుగంలో నామీద వాత్సల్యంతో నువ్వు వరం కోరుకోమన్నావు. నీతో ద్వంద్వయుద్ధం చేయాలని కోరుకున్నాను.

అప్పట్నుంచీ మీ నామస్మరణే చేస్తూ యుగాలు గడిపాను. ఇన్నాళ్లకు నా కోరిక నెరవేరింది' అంటూ ప్రార్థించగా శ్రీకృష్ణుడు 'శ్యమంతకమణిని అపహరించి నట్లు నాపై ఆరోపణ వచ్చింది. మణికోసం ఇలా వచ్చాను. ఇవ్వ'మని కోరాడు. జాంబవంతుడు శ్రీకృష్ణునికి మణితోపాటు తన కూతురు జాంబవతినీ కానుకగా ఇచ్చాడు. పట్టణానికి వచ్చిన కృష్ణుడు సత్రాజిత్తును రప్పించి పిన్నపెద్దలను ఒకచోట చేర్చి జరిగింది చెప్పాడు. శ్యమంతకమణిని సత్రాజిత్తుకి తిరిగి ఇచ్చేశాడు. దాంతో సత్రాజిత్తు 'అయ్యో లేనిపోని నింద మోపి తప్పుచేశా'నని విచారించి, క్షమించ'మని వేడుకున్నాడు. తన కుమార్తె సత్యభామను, శ్యమంతకమణిని స్వీకరించమని కోరాడు. శ్రీకృష్ణుడు సత్యభామను చేపట్టి మణిని తిరిగి ఇచ్చాడు. ఒక శుభముహూర్తాన జాంబవతీ, సత్యభామలను పరిణయ మాడాడు. దేవాదులు, మునులు కృష్ణుణ్ణి స్తుతించి 'మీరు సమర్థులు గనుక నీలాపనింద బాపుకొన్నారు. మా పరిస్థితి ఏమిటి' అని అడగ్గా 'బాద్రపద శుద్ధ చతుర్థినాడు ప్రమాదవశాత్తూ చంద్రుణ్ణి చూసినవాళ్లు గణపతిని పూజించి, ఈ శ్యమంతకమణి కథను విని, అక్షతలు తలపై చల్లుకుంటే నీలాపనిందలు పొందరు' అని చెప్పాడు కృష్ణుడు. అప్పట్నుంచీ ప్రతి సంవత్సరం భాద్రపద శుద్ధ చతుర్థినాడు దేవతలూ మహర్షులూ మానవులూ తమతమ శక్తికొద్దీ గణపతిని పూజించి అభీష్టసిద్ధి పొందుతూ సుఖసంతోషాలతో ఉన్నారు.

**సర్వేజనా: సుఖినోభవంతు**

**ప్రతీప్రాణికీ ఏదో ఒకటి అంటే ప్రీతి. దాహరణకు నెమలికి ఫించము ప్రీతి. ఛామరీమృగమునకు దాని తోక అంటే ప్రీతి. ఏనుగుకు దంతాలంటే ప్రాణము. అటువంటి విఘ్నేశ్వరుడు తన ప్రాణపదమైన దంతాల్ని ఊడబెరికి, దానిని కలంగా వాడి వేద వ్యాసుల వారు గంగాస్రవంతి వలె మహాభారతాన్ని కవనం చేస్తూంటే చకాచకా వ్రాసిన ప్రజ్ఞాశాలి.**



# వికట వినాయకుడు

**2**

**రెండవ రోజు**

## నైవేద్యం - అటుకులు

ఈశ్వరుని కోపానికి గురైన మన్మథుడు మూడవ కంటి అగ్నికి ఆహుతి అయ్యాడు. అలా కాముని భస్మం చేయగా మిగిలిన రుద్రనేత్రాగ్ని సముద్రంలో పడింది. ఆ అగ్ని నుండి జన్మించిన వాడే జలంధరుడు. శివుని వలన తప్ప వేరొకరి వల్ల వాడికి మరణం లేదని బ్రహ్మదేవుడు చెప్పాడు. కాలనేమి తన పుత్రిక అయిన బృందను జలంధరునకు ఇచ్చి వివాహం చేశాడు. ఆమె పాతివ్రత్యం భంగపడనంతవరకూ జలంధరునకు చావులేదు. బృంద అనగాలక్ష్మీస్వరూపిణి అయిన తులసియే. శాపకారణాన ఇలా పుట్టినందువల్ల ఆమెలోని లక్ష్మీ అంశను స్వీకరింప దగిన విష్ణువు జలంధరుని రూపంలో బృందతో కలిసిన సందర్భంలో పుట్టినవాడే కామాసురుడు. వాడు రాక్షస గురువైన శుక్రాచార్యుని వద్ద పంచాక్షరీ మంత్రోపదేశం పొందాడు. ఘోరమైన తపస్సు చేసి మహాబలము, నిర్భయత్వం, మృత్యుంజయత్వం, అజేయత్వం, శివభక్తి వరాలుగా పొందాడు. రాక్షసరాజై లోకాన్ని చెరబట్టాడు. లోకమంతా కామాధీనమైంది. ధర్మం నశించింది. కోరికలే ప్రధానమై వావి వరసలు, వయో ధర్మాలు, వర్ణాశ్రమ ధర్మాలు అన్నీ భంగపడ్డాయి. దీనికితోడు గణపతితో విభేదించిన మూషికాసురుడు కాముడికి తోడయ్యాడు. కామ రాక్షసుని ప్రమాదం గ్రహించిన దేవతలు, మునులు ముద్గల మహర్షి సూచన మేరకు వికట వినాయకుని భక్తి శ్రద్ధలతో సేవించారు.



మూషికాసురుడు రెచ్చగొట్టడంతో నెమలి రూపం ధరించిన కామాసురుడు పురివిప్పి లోకాన్నంతటినీ కామంతో ప్రభావితం చేయటం మొదలుపెట్టాడు. గణపతి కూడా లొంగిపోతాడని భావించాడు. కానీ.. అది గ్రహించిన గణపతి... ఓరీ... జీవసృష్టి వృద్ధి కోసం కామం అవసరమే కానీ అది మితిమీరరాదు. నీ రూపంలో అది మితిమీరింది. దానిని అణచటానికే నేను వికటరూపంలో వచ్చానంటూ ఆ నెమలిని అణిచి దానిపై అధిరోహించి లొంగదీసుకున్నాడు. నాటి నుంచి వికృత కామానికి దూరమై వికట వినాయకుని సేవిస్తూ జన్మ చరితార్థం చేసుకుంది మానవాళి. కామం ధర్మబద్ధమైంది.

అటుకులు వడ్లను నానబెట్టి, ఉడకబెట్టుట ద్వారా ఉత్పాదక శక్తిని కోల్పోతాయి. వాటిని దంచి, చెరగటం వల్ల పూర్తిగా బీజశక్తి కోల్పోయి కామ ప్రకోపమునకు దూరం అవుతాయి. అందుకే నేటి నివేదన అటుకులు.

**ఈ రోజు**
**పూజవలన విద్యాగణపతి**
**అనుగ్రహంతో**
**విద్యారు&థలకు**
**చక్కని విద్యాబుదు&ధలు**
**అలవడుతాయి.**

# లంబోదర వినాయకుడు

3
మూడవ రోజు

నైవేద్యం - పేలాలు

దేవతలకు అమృతాన్ని ప్రసాదించి లోకాలకు శాశ్వత రాక్షస బాధ లేకుండా చేయాలనుకున్న శ్రీమన్నారాయణుడు మోహినీ రూపాన్ని ధరించాడు. శివుడు మోహినిచే వ్యామోహితుడై వెంటబడ్డాడు. ఆ దశలో శివుని కోపం నుంచి, ఆపుకోలేని తమకం నుంచి వెలువడిన తేజస్సు దుష్ప్రదేశంలో పడింది. దాని నుండి భయం కర రూపం గల రాక్షసుడు



పుట్టుకొచ్చాడు. వాడే క్రోధాసురుడు. రాక్షసగురువు శుక్రాచార్యుడు వానికి విద్యలు నేర్పి సూర్య మంత్రం కూడా ఉపదేశించాడు. క్రోధా సురుడు సూర్యుని కోసం ఘోరమైన తపస్సు చేసి ముల్లోకాలను జయించే శక్తిని, లోక ప్రసిద్ధిని, చావులేకుండా ఉండేలా వరాలుగా పొందాడు. ప్రీతి అనే ఆమెను పెళ్లాడి, ఆవేశపురిని రాజధానిగా చేసుకున్నాడు. మూషికాసురుడి ప్రోద్బలంతో లోకాల న్నింటినీ క్రోధావేశంతో పీడించ సాగాడు. వాడి క్రోధాగ్ని తట్టుకోలేక దేవ తలు, మునులు యధావిధిగా లంబోదరుని ఆశ్రయించారు. లంబోదర అవతారుడైన గణపతి క్రోధాసురుని పీచమణచాడు. లంబోదరుని ధాటిని తట్టుకోలేని క్రోధాసురుడు శరణువేడాడు. దాంతో అనుగ్రహమూర్తివయైన గణనాథుడు దుష్ట శిక్షణాదులందు తప్ప నీవు ఈ లోకం లోకి రావద్దంటూ క్రోధుని తన నేత్రమునందు ఇముడ్చుకున్నాడు. క్రోధాసురుడికి లోకసంచారాన్ని అనుమతిస్తూనే కొన్ని జాగ్రత్తలు తెలిపాడు. నీవు ఆవేశించిన జనులు కారణం లేకుండానే కోపం తెచ్చుకుంటారు, విచక్షణ కోల్పోతారు, విరోధ కారకులవుతారు కాబట్టి ప్రజలు నిన్ను ఆశ్రయించుకుందురు గాక! అని లంబోదరుడు అంటాడు. అప్పటినుండీ దేవతలు, మునులు, ప్రజలు లంబోదరుని పూజించి తమపై క్రోధాసురుని ప్రభావం పడకుండా జాగ్రత్తపడుతున్నారు.

**మూడవరోజు పూజవలన సౌభాగ్యగణపతి అనుగ్రహంతో స్త్రీలకు సౌభాగ్యం కలుగుతుంది.**



**విఘ్నేశ్వరుని వాహనము ఎలుక. ఎలుక చాలా చిన్నది. అంటే సూక్ష్మజీవులకు కూడా నిర్లక్ష్యము చేయకూడదనే భావన. అతడు స్థూలకాయుడు. అతని వాహనము సూక్ష్మదేహము కలది. ఇది మనస్సునకు ప్రతీకము. ఎలుకను వాహనముగా చేసుకొనుట అనగా మనస్సు నియంత్రణ మొనర్చుటమని అర్థము. మనస్సును యంత్రించిన వాడే గొప్ప మేధావంతుడు. అతడు స్థూలకాయుడై తన వాహనమునకు శ్రమ లేకుండా అతను లఘుమా సిద్ధితో తేలికగా నుండును.**

# గజానన వినాయకుడు

3

నాలుగవ రోజు

నైవేద్యం - చెఱకుగడ

రావణుడు తన సోదరుడు, విశ్రవో బ్రహ్మ కుమారుడైన కుబేరుని లంక నుంచి వెళ్లగొట్టాడు. ఎక్కడికి వెళ్లాలో తెలీని కుబేరుడు, తండ్రి సలహా ప్రకారం కైలాసానికి వెళ్లాడు. శివుడికి అతడు ప్రియమిత్రుడు కూడా. కైలాసంలో శివునితో ఉన్న పార్వతీదేవి సౌందర్యాన్ని చూసి ఆశ్చర్యచకితుడ య్యాడు. ఆ సౌందర్యరాశి తనకు లభించిన బాగుం డుననిపించింది. మనస్సు చెదిరింది. చూపులో చంచలత ఏర్పడింది. కుబేరుని మనో వికారాన్ని, చెడ్డ దృష్టిని గమనించిన ఆ జగన్మాత అతని వైపు కోపంతో చూసింది. ఆ క్రోధాగ్నిలో కుబేరుని కన్ను ఒకటి మాడిపోయింది. రెండవ కన్ను కూడా పింగళ అంటే ఎరుపు వర్ణానికి మారింది. కొద్ది సమయానికి అది కూడా మాడిపోయేదే, కానీ సర్వజ్ఞుడైన శివుడు మిత్రుడైన కుబేరుడి మనసులోని భావాన్ని గ్రహించాడు. పార్వతితో..దేవీ! అతడు నాకు ఆత్మీయుడు, మంచివాడు అతని బుద్ధి చాపల్యాన్ని మన్నించి అనుగ్రహించమని చెప్పాడు. భర్త మాట విన్న పార్వతి కుబేరుడి మీద కోపాన్ని వీడింది. కానీ అప్పటికే ఒక కన్ను మాడిపోయినందున ఏకాక్షుడని, రెండవ కన్ను పింగళవర్ణంలోకి మారటం వల్ల పింగాక్షుడు, పింగళాక్షుడు అని కుబేరునకు పేర్లు వచ్చాయి.ఆ సందర్భంలోనే మాడిపోయిన కంటి బూడిదనుంచి లోభం అనే రాక్షసుడు పుట్టాడు.




రాక్షస గురువైన శుక్రాచార్యుడు లోభాసురునకు శివ పంచాక్షరీ మంత్రాన్ని ఉపదేశించాడు. నిష్ఠతో తపస్సు చేసిన లోభాసురుడు శివుని అనుగ్రహం పొంది శక్తిపూర్ణుడయ్యాడు. లాలస అనే కన్యను వివాహం చేసుకున్నాడు. తన పరాక్రమంచే ముల్లోకాలను జయించాడు. ధర్మం పతనమైంది. దీంతో గగ్గోలెత్తుతున్న దేవతలు, మునులకు గజానన వినాయకుడిని ఆశ్రయించండంటూ రైభ్యుడనే ముని సలహాఇచ్చాడు. అయితే, లోభాసురుడు శివ భక్తుడైనందు వల్ల తన అభిప్రాయము తెలియచేయుటకు శివునే అతని వద్దకు పంపాడు గజాననుడు. పరమేశ్వరుడు గజాననుడి మహిమను లోభునికి వివరించాడు. దీంతోలోభ రాక్షసుడు గణపతి శరణువేడి పాతాళమునకు వెళ్లిపోయాడు. ధర్మ విరుద్ధము కాని లోభము ప్రమాద కారి కాదు, అందుకే లోభాసురుని సంహరింపలేదు. కాబట్టి గజానన సేవించి మనలోని లోభగుణాన్ని నిగ్రహించాలి.

**ఈ నాటి పూజ వలన సంతాన గణపతి అనుగ్రహంతో చక్కని సంతానం కలుగుతుంది.**

# మహెూదర వినాయకుడు

4

ఐదవ రోజు

**నైవేద్యం - కొబ్బరి కురిడీ**



మహా గణపతిని జయించేందుకు మూషికాసురుడు అనేక ఉపాయాలు పన్నుతూనే ఉన్నాడు. ఈసారి శుక్రాచార్యుని ప్రియశిష్యుడైన మోహాసురుని గణపతిపై దాడికి ఎంచుకున్నాడు. రాక్షస గురువు దగ్గర సూర్యోపాసన నేర్చుకున్న మోహాసురుడు మహాశక్తిమంతునిగా మారాడు. మధిర అనే రాక్షస కన్యను పెళ్లి చేసుకున్నాడు. ఆ తర్వాత లోకంపై దండెత్తి, ప్రజలను మోహ ప్రభావానికి గురిచేశాడు. దీంతో లోకంధ ర్మానికి దూరమైంది. అప్పుడు, మూషికాసురుడు మోహాసురుడితో ఇలా అన్నాడు. ఓ మోహాసురా! లోకమంతా నీ మోహ ప్రభావంలో పడింది. గణపతి మన చెరలో నున్న ఒక గంధర్వ వనితను విడిపించి ఘనకార్యం సాధించినట్లు భావిస్తున్నాడు. నీవు గంధర్వలోకానికి వెళ్లు. ఎలాంటివారైనా మోహానికి గురికాక తప్పదు. నీ సమ్మోహన శక్తిని గంధర్వకాంతలపై ప్రయోగించు. భార్యలు భర్తల ఎడ, కన్యలు తల్లిదండ్రులఎడ అణుకువ లేక మోహంతో పతనమయ్యే మార్గం చూడు..! అన్నాడు. మోహాసురుడు అలాగే చేశాడు. దీంతో సమస్త జనులూ మోహంలో పడి కొట్టుకుంటున్నారు. చిన్నాపెద్దా, వావివరసలూ, ధర్మం అధర్మం ఏవీ లేవు. చివరకు మహాగణపతే స్వయంగా పౌరోహిత్యం వహించి పెండ్లి చేసిన జయంతుని పత్ని చిత్రాంగి కూడా భర్తను వీడి మోహ రాక్షసుని వెంట పడింది.

ఈ వైపరీత్యంతో తల్లడిల్లిన గంధర్వరాజు చిత్రాంగదుడు, దేవతలు, మునులతో కలిసి ప్రవాళ క్షేత్రానికి వెళ్లి అక్కడి ప్రవాళ గణపతిని విశేషంగా పూజించారు. అందుకు సంతోషించిన గణపతి మోహాసుర మాయను మాయతోనే అంతం చేస్తానని వారికి మాట ఇచ్చాడు. గంధర్వనగరానికి చేరి మోహమాయలో పడ్డ స్త్రీలు, మోహరాక్షసుడి మధ్యలో నిలబడ్డాడు. అంతా ఆ గణపతి మాయ చూసి విస్తుపోతుండగానే,ఆగండి,సమస్త లోకాలను మోహింపచేసే నన్ను కాకుండా ఆ రాక్షసుని అనుసరిస్తారెందుకు? అని ప్రశ్నించగానే .. ఆ పలుకే వారిపై మహామంత్రమై పనిచేసి బాధితులంతా స్వస్థత చెందారు. మహా గణపతికి చేతులెత్తి మొక్కారు. అంతలోనే మోహాసురుడు కోపంతో...ఎవడురా నీవు? నా మాయనే తిరస్కరిస్తావా..? అంటూ గర్జించాడు. అప్పుడు గణపతి ఇలా అన్నాడు. ఓ మోహాధమా! నేను నిన్ను మించిన మహామాయను. నా మోహం చేతనే ఈ జగత్తు కల్పింపబడింది. ఇదిగో నా నిజం రూపం చూడు అంటూ భూమి ఆకాశాల మధ్య మహెూదర గణపతి రూపంలో నిలిచాడు. అండపిండ బ్రహ్మాండాలు ఆ మహెూదరుని ఉదరంలోనే ఉన్నాయి. దీంతో మోహాసురుని మోహం తొలగి గణేశుని శరణు వేడాడు. దీంతోస్వామి దివ్యాస్త్రాన్ని ఒకదానిని ప్రయోగించి మోహాన్ని అంతం చేశాడు. మోహాసురుని దేహం నుండి ఒక జ్యోతి వెలువడి మహెూదర గణపతిలో చేరింది గంధర్వులంతా జయజయ ధ్వానాలు చేశారు. అంతా మహెూదర గణపతిని పూజించి మోహభ్రాంతిని వదిలి సజ్జనులుగా జీవించాలని చిత్రాంగదుడు అందరికీ బోధించాడు.

**ఐదవరోజు
పూజతో ఐశ్వర్య గణపతి
అనుగ్రహించి
అష&రఐశ్వర్యాలను
కలుగజేస్తాడు.**

5

ఆరవ రోజు

# ఏకదంత వినాయకుడు

నైవేద్యం - నువ్వులు

పూర్వం చ్యవనమహర్షికి మదభావం ఏర్ప డింది. ఆ దుష్టభావమే మదాసురునిగా రూపు దిద్దుకుంది. మహర్షిలోని సద్భావనలు కూడా కొన్ని మద రాక్షసుడిలో ఉన్నాయి.వాడు శుక్రాచార్యుని శిష్యుడై దేవిని గూర్చి ఘోరతపస్సు చేశాడు. అమ్మవారు ప్రత్యక్షమైంది. వాడు కోరిన వరాలను ఇచ్చింది. దాంతో వాడి మదము మరింత బలపడింది. ఆ మదంతోనే అన్ని లోకాలను జయించాడు. ప్రమదాసురుని కుమార్తె లాలసను వివాహం చేసుకున్నాడు. ఆ తర్వాత వాని విజృంభణ లోకాలన్నింటికీ బాధాకర మయ్యింది. మదాసురుడి బాధలు భరించలేని దేవతలు, మునులు సనత్కుమార మహర్షిని ఉపాయమడిగారు. దాంతో ఆయన మీ బాధలు తీర్చగలిగే శక్తి ఒక్క ఏకదంతుడికి మాత్రమే ఉందంటూ సలహా ఇచ్చి, ఏకదంత గణపతి మంత్రాన్ని ఉపదేశించాడు.



అదే సమయంలో గణాధిపతితో యుద్ధానికి దిగిన మూషికాసురుడు మదాసురుని సహాయం కోరాడు. మదాసురుడు వికటాట్టహాసం చేస్తూ గణాధిపతితో యుద్ధానికి దిగాడు. సింహవాహనాన్ని అధిరోహించిన ఏకదంతుడు వాడితో పోరుకు సై అన్నాడు. అంతలోనే గణేశుడి వాహనమైన సింహం మదాసురుని పైకి లంఘించి వాని గొంతును నోటితో అదిమి పట్టుకుంది. ఏకదంతుడు తన పాదాన్ని వాడిగుండెలపై ఆనించాడు. అంతే,ఏకదంతుడి పాదస్పర్శతో ఆ రాక్షసుడి మదం అణిగింది. వాడు వినాయకుని శరణు వేడాడు. గణాధిపతి మదాసురునికి అభయమిచ్చి ఎన్నడూ ధర్మమునకు భంగం కలిగించవద్దని హెచ్చరించి పాతాళమున నివసించుమని ఆదేశించాడు. కాబట్టి వినాయకుడిపై భక్తి శ్రద్ధలు కలవారు మదమునకు అవకాశం ఇవ్వకూడదు.మదాసురుని ఆహ్వానించని వారికే గణపతి అనుగ్రహం చేకూరుతుంది.

**ఈ నాటి పూజతో శక్తిగణపతి అనుగ్రహించి, బలహీనతలను రూపుమాపి శక్తిమంతులుగా తీర్చిదిద్దుతాడు.**

**విఘ్నేశ్వరుని నామాలలో "స్థూలకాయుడు" అని చెప్పబడింది. అతడు చిన్న బిడ్డ. బిడ్డలు స్థూలంగా వుంటేనే ముద్దుగా వుంటారు. గణేశుని తల విఘ్నాలను తొలగించేది. చిన్న కండ్లు, సూక్ష్మ దృష్టిని సూచిస్తుంది. ఏనుగు లాంటి తొండము స్వాభిమానాన్ని తెలుపుతుంది. పెద్ద చెవులు ప్రతీచిన్న విషయాన్ని సమానంగా వినాలి. దంతాలు ఎవరికి ఏ విధమైన హాని చేయరాదు. నాలుకతో ఆ పరిశీలనకు, పెద్ద ఉదరము జ్ఞానాన్ని జీర్ణించుకుందుకు చిహ్నాలు. నాలుగు చేతులు, ధర్మ, అర్థ, కామ, మోక్షము సాధించుటకు మార్గాలు.**



# వక్రతుండ వినాయకుడు

6

ఏడవ రోజు

నైవేద్యం - అరటి పండ్లు

దేవేంద్రుడికి ఒకసారి విపరీతమైన ఆవులింత వచ్చింది. దాని నుండి మత్సరుడు అనే రాక్షసుడు జన్మించాడు. రాక్షస గురువైన శుక్రాచార్యుడు వాడికి శివమంత్రాన్ని ఉపదేశించాడు. ఆ మంత్రమును జపిస్తూ ఆ రాక్షసుడు ఘోరమైన తపస్సు చేశాడు. సంతసించిన భోళా శంకరుడు వాడికి కోరిన వరములు ఇచ్చాడు. శివుని వరబలంతో విజృంభించిన మత్సరాసురుడు లోక విజేత కావాలని యత్నించాడు. ఈర్ష్య అనే రాక్షస కన్యను వివాహం చేసుకుని విషయప్రియుడు, సుందరప్రియుడు అనే పుత్రులను కూడా కన్నాడు. ఆ తర్వాత లోకం నలుదిక్కులా జైత్రయాత్ర చేసి అందరినీ ఓడించి నానా విధాలుగా హింసించటం మొదలు పెట్టాడు. ఆ బాధలు భరించలేని దేవతలు, మునులు దత్తాత్రేయ స్వామిని ఆశ్రయించారు. ఆ స్వామి దేవమని గణానికి ఏకాక్షర గణపతి మంత్రాన్ని ఉపదేశించి ధైర్యం చెప్పాడు. దేవతలంతా దత్తదత్తమైన ఆమంత్రాన్ని నిష్ఠగా జపించసాగారు.



ఎప్పటిలాగే గణాధిపతితో పోరుకు దిగిన మూషికాసురుడు ఈసారి మత్సరాసురుడి సహకారంకోరాడు. మత్సరా! సింహంలా విజృంభించు, ఆ గజముఖుని అణచివేయమన్నాడు. వెంటనే మత్సరుడు భయంకరమైన సింహరూపం ధరించాడు. దశదిశలు పిక్కటిల్లేలా గర్జించాడు. ఎదురుగా నిలిచిన వక్ర తుండ గణపతి మీదకు దూకాడు. మత్సరాసురుని విజృంభణ చూసిన దేవతలు, మునులు హాహాకారాలు చేశారు. వారి భయాన్ని, ఆందోళనను గమనించిన గణపతి వారిని ఆనందింపచేయటానికి నిశ్చయించుకుని తన రూపాన్ని మత్సరుడు భయకంపితుడు అయ్యేలా భారీగా పెంచాడు. ఆ దేహం నుంచి వెలువడిన అద్భుత కాంతులతో మత్సర సింహం కళ్లు బైర్లు కమ్మాయి. అంతలోనే వక్రతుండ గణపతి తొండం మత్సరసింహాన్ని చుట్టి ఎత్తి గిరగిరా తిప్పి నేలకు కొట్టేంతలో , ఆ రాక్షసుడు ప్రాణభయంతో వణికిపోతూ 'వక్రతుండా మహాకాయా! కోటి సూర్య సమప్రభా! శరణు శరణు నన్ను నీ దాసునిగా స్వీకరించుమని వేడుకున్నాడు. నేటి నుండి నిన్ను పూజించు భక్తులను మాత్సర్యగుణం బాధించదు. నీవే మత్సరాధిపతివి'అంటూ ప్రార్థించాడు. అప్పటి నుండి వక్రతుండ మహాగణపతికి ఆ సింహమే వాహనమైంది. మాత్సర్యాన్నివీడటమే నిజమైన వక్రతుండ గణపతి సేవ అని అంతా గ్రహించారు.

**ఏడవనాటి పూజ వలన రాజ్యగణపతి అనుగ్రహిస్తాడు.**

# విఘ్నరాజ వినాయకుడు

7

ఎనిమిదవ రోజు

నైవేద్యం - సత్తుపిండి

ఒకనాడు పార్వతీదేవి తన స్నేహితురాళ్లతో కబుర్లు చెప్పుకుంటూ బిగ్గరగా నవ్వింది. ఆ నవ్వు నుండి ఒక శక్తిమంతుడు ఉద్భవించాడు. పార్వతి వానికి మమకారుడు అని పేరుపెట్టింది. చూస్తూ ఉండగానే వాడు పెద్దవాడయ్యాడు. పార్వతి వానికి గణేశమంత్రాన్ని ఉపదేశించింది. తపస్సు చేయటం కోసం మమకారుడు అడవికి వెళ్లాడు. అక్కడ వానికి శంబరుడు అనే రాక్షసుడు సన్నిహితుడయ్యాడు. మమకారునకు అనేక మాయా విద్యలు నేర్పి, మమతాసురా అని సంబోధించాడు. అప్పటి నుండి వాడు మమతాసురుడయ్యాడు. పార్వతీదేవి చేసిన ఉపదేశంతో గణేశోపాసన ప్రారంభించాడు. సంతృప్తుడైన గణేశుడు ప్రత్యక్షమయ్యాడు. అప్పుడు ఆ రాక్షసుడు సమస్త లోకాలపై ఆధిపత్యాన్ని వరంగా పొందాడు. ఆ తరువాత శంబరాసురుని పుత్రిక మోహినిని వివాహం చేసుకున్నాడు. తన మమతా రాజ్యాన్ని అనురాగమయంగా లోకాలన్నింటా విస్తరించాడు. ద్వేషమెంత ప్రమాదకారియో మమతాను రాగములు కూడా అంత ప్రమాదకారులే. అవి ఆవహించిన వారు తమ వారి కోసం ఎన్ని పాపములు చేయుటకైననూ వెనుకాడరు. అలా ధర్మము మమతవల్ల వంచితంఅయింది. మంచివాళ్లకు కష్టాలొ చ్చాయి. బాధితులైన దేవతలు, మునులు ఈ కష్టాన్ని తొలగించమంటూ శ్రీ గణేశుడిని శరణు వేడారు.



గణపతితో పోరు సలిపే మూషికాసురుడు తన విజయం కోసం మమతాసురుని సాయం కోరాడు.మమత కాలసర్ప రూపం దాల్చి వచ్చింది. దాని కోరల నుండి వెలువడే భయంకర విషాగ్ని జ్వాలలకు ముల్లోకాలూ క్షోభ పడ్డాయి. కాలకూట విషాన్ని మించిన ఈ విషజ్వాలలకు జీవులందరూ తల్లడిల్లిపోతూ గణేశుని ప్రార్థించారు. విఘ్నరాజ గణపతిగా సాక్షాత్కరించిన గజాననుడు తన వక్రతుండాన్ని బాగా పెంచి ముల్లోకాలలో వ్యాపించిన మమతా విషవాయువులను పీల్చివేశాడు. గణపతి ఉచ్ఛ్వాసల ప్రభావానికి మమతా సర్పం కూడా ఈడ్చుకుని తొండంలోకి వచ్చేసింది. దానిని నడుము చుట్టూ చుట్టి బంధించాడు గణపతి. ఆ బిగింపుతో మమతా సర్పపు పొలుసులు నుగ్గు కాగా కోరలు ఊడిపడి రక్తధారలు కారాయి. దాంతో మమతా సర్పం శక్తిహీనమై ప్రాణభిక్ష కోరింది. కరుణించిన విఘ్నరాజ వినాయకుడు ఇలా అన్నాడు.ఓ మమతాసురా! సర్పరాజా! జీవి శరీరము మమకారాలు పెంచుకుని బంధాలు తెంచుకొనలేక ముక్తిని పొందలేకపోతున్నాడు. ఇకపై నన్ను సేవించిన నా భక్తులు నీ మాయలో చిక్కక మమతా బంధముల నుండి విముక్తమై మోక్షము పొందుతారు అన్నాడు. అంతేగాకుండా నీవు నా వాహనమై నీ శత్రువైన నెమలితో కలిసి నా పాదాల చెంతనే ఉంటావు అని వరమిచ్చాడు. అలా గణపతి సర్పవాహనుడుగా కూడా విరాజిల్లాడు. కాబట్టి ఈ నాటి పూజ ద్వారా భక్తులు పక్షపాతానికి దారితీసి పాపకారణమయ్యే మమతను వీడి ధర్మబద్ధతను నేర్చుకోవాలి.

**తొమ్మిదవనాటి పూజతో విజయ గణపతి అనుగ్రహంతో చేపట్టిన ప్రతికార్యము విజయవంతం అవుతుంది.**

8

తొమ్మిదవ రోజు

# ధూమ్రవర్ణ వినాయకుడు

నైవేద్యం - నేతి అప్పాలు

సూర్య భగవానుడు కర్మసాక్షి, ప్రత్యక్ష దైవం, జగత్ చక్షువు అంటే ఈ ప్రపంచానికే కన్నులాంటి వాడు. ఆయన రాకపోకలే జనజీవనానికి మార్గదర్శకాలు. ఈ జగత్తుకు కర్తను తానే అన్న భావన సూర్యునిలో ప్రవేశించింది. ఎంత గొప్పవాడికైనా అహంకారం అనర్థదాయకమే కదా! ఆ క్షణంలోనే సూర్యునకు తుమ్ము వచ్చింది. దాని నుంచి అహంకార రాక్షసుడు పుట్టుకొచ్చాడు. ఆ అహంకారాసురుడు శుక్రాచార్యుడికి శిష్యుడై గణపతి మంత్రాన్ని ఉపదేశంగా పొందాడు. అరణ్యాలకు వెళ్లి ఘోరమైన తపస్సు చేశాడు. వినాయకుడి సాక్షాత్కారం పొంది ఆరోగ్యాన్ని, అమరత్వాన్ని, జయశీలతను వరాలుగా పొందాడు. సుఖప్రియ నగారానికి రాజై ప్రమదాసురుని పుత్రిక అభిలాషను పెళ్లి చేసుకుని గర్వుడు అనేవాడితో పాటు మరికొందరిని పుత్రులుగా పొందాడు. లోకాలను జయించి తన రాక్షస ప్రవృత్తితో అందరినీ హింసించసాగాడు. దాంతో ధర్మకర్మలు నశించి అధర్మకార్యాలు వ్యాపించాయి. ఆ బాధలను భరించలేక దేవతలు, మునులు ధూమ్రవర్ణ వినాయకుని ప్రార్థించారు. వారి మొర విన్న గణనాథుడు అహంకారాసురుడికి బుద్ధి చెప్పమని నారదుడిని తన తరఫున పంపించాడు. కానీ అహంతాసురుడు నారదుని మాటను లెక్కచేయలేదు.



మూషికాసురుడు వినాయకుడితో పోరుకు దిగి తన తరఫున యుద్ధము చేయుటకు మిత్రుడైన అహంకారాసురుని ఆహ్వానించాడు. వాడు ముల్లోకాలు దద్దరిల్లేలా పగలబడి నవ్వుతూ గణేశుని లెక్కచేయ కుండా, భయంకరమైన పొగను తన ముక్కు రంధ్రముల నుంచి వెదజల్లటం మొదలుపెట్టాడు. ఆ పొగ ప్రళయ వాయువులా ముల్లోకాలను చుట్టుముట్టింది. విషపూరితమైన ఆ ధూమంతో అంతా ఉక్కిరిబిక్కిర య్యారు. నీవే దిక్కంటూ అందరూ పార్వతీపుత్రుడి శరణు వేడుకున్నారు. వారికి అభయమిచ్చిన వినాయకుడు గట్టిగా శ్వాస పీల్చాడు. ఆ ఉచ్ఛ్వాస శక్తికి ముల్లోకాల్లో వ్యాపించిన పొగ తగ్గుముఖం పట్టింది. గణేశుడి ముక్కు రంధ్రాల ద్వారా అతనిలో కలిసిపోయింది. ఆ సమయంలోనే కొంత ధూళి శరీరం మీద పడి గణ నాయకుడు ధూమ్రవర్ణంతో విరాజిల్లాడు. ఆ అద్భుతరూపాన్ని చూసిన దేవతలు, మునులు జయహో ధూమ్ర వర్ణ వినాయకా అంటూ జయజయ ధ్వానాలు చేశారు. ధూమ్రవర్ణ గణేశుడు తన చేతిలోని పాశంతో అహంకారాసురుని పీచమణచాడు. దాంతో శరణాగతుడై గణేశుడి ఆదేశం మేరకు పాతాళానికి వెళ్లిపోయాడు. గణేశుడి అర్చన జరుగుచోటికి రానుగాక రానంటూ చెప్పి మరీ వెళ్లాడు. కాబట్టి భక్తి శ్రద్ధలతో గణ నాయ కుడిని పూజించు వారిలో అహంకారము ప్రవేశించలేదు. అహంకారమునకు దూరముగా ఉండి చేయునదే నిజమైన గణేశారాధన.

**తొమ్మిదవనాటి పూజతో విజయ గణపతి అనుగ్రహంతో చేపట్టిన ప్రతికార్యము విజయవంతం అవుతుంది.**



# గణేశనిమజ్జనము..

వినాయక చవితి పర్వంలో పూజ ఎంత ప్రధానమో గణేశనిమజ్జనమూ అంత ప్రధానమైనది. పూజామండపం నుండి సగౌరవంగా స్వామిని, పత్రితో బాటుతీసుకుని వెళ్లి భక్తి శ్రద&ధలతో జలాలలో కల్పాలి. ఇళ్లలో పూజ చేసుకున్న మరుసటిరోజే నిమజ్జనం చేయవచ్చు. నవరాత్రులు నిర్వహించువారు పదవరోజు నిమజ్జనం చేయాలి. కొందరు బేసిరోజులయందే నిమజ్జనం చేస్తారు. మంగళవారం, శుక్రవారం ఉద్వాసన, నిమజ్జనం చేయరు.